ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ మంగళవారం, 29 అక్టోబర్ 2024 సంపుటి: 17 సంచిక: 172 పేజీలు: 12 వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధనన్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలు తిరస్కరణ

మీడియాకు ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించినట్లు ఈఆర్సీ కమిషన్ చైర్మన్ శ్రీరంగరావు స్పష్టం చేశారు. రూ. 1800కోట్ల పెంపునకు డిస్కంలు ప్రతిపాదనలు సమర్పించగా, ఆయా ప్రతిపాదనలను ఈఆర్సీ

మిగతా 2లో..

కాళేశ్వరం డీపీఆర్‌కు కేసీఆర్ ఆమోదం

విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): కాళేశ్వరం డీపీఆర్‌ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు

మిగతా 2లో..

టాటా ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన

ప్రధాని మోదీ

- స్పెయిన్ ప్రధానితో రోడ్ షో
- లక్ష్మీవిలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ

గాంధీనగర్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. ఒప్పందంలో భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది.

మిగతా 12లో..

వచ్చే ఏడాది నుంచి జనాభాలెక్కలు షురూ..

- 2026వరకూ కొనసాగనున్న ప్రక్రియ
- చివరిసారిగా 2011లో లెక్కలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) : దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి.

మిగతా 12లో..

స్థానిక సంస్థల ఎన్నికలలో సమగ్ర కులగణనతోనే రిజర్వేషన్లు

- సమగ్ర కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- త్వరలో విద్య, ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణ సర్వే
- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి) వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ లు కుల గణనపైనే ఆధారపడి ఉంటాయని సమగ్రంగా కూలర్ అయిన జరిగేందుకు ప్రతి ఒక్క రు సహకరించాలని, కుల ప్రా తిపదికన రిజర్వేషన్ లు ఆధా రపడి ఉంటాయని బీసీ కమిష న్ చైర్మన్ జి నిరంజన్ తెలిపా రు. ప్రజల అభిప్రాయలు సేక రించి ప్రభుత్వానికి నివేదిస్తామ ని ఆయన పేర్కొన్నారు. తెలం గాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థ ల వారిగా కల్పించాల్సిన అవ సరమైన రిజర్వేషన్ల దామాషా ను ఖరారు చేసే అంశం పై బహి రంగ విచారణ ను సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫా బాద్, మంచిర్యాల ఉమ్మడి జిల్లాకు సంబంధించి బిసి కమి షన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయ ప్రకాష్, తిరుమ ల గిరి సురేందర్, బాల లక్ష్మి బృందంతో ప్రజాభిప్రాయ సేక రణ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, కుల సంఘ నాయకులు, ఎన్ జి ఓలు, ప్రజాప్రతిని ధులు హాజరయ్యారు.కుల సంఘాల నాయకులు, ఎన్ జి ఓలు, ప్ర జా ప్రతినిధులు

మిగతా 12లో..

సిఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

బెటాలియన్ పోలీస్ సిబ్బందిని తొలగింపు

- ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు
- సిఎం సెక్యూరిటీ వింగ్ కీలక నిర్ణయం
- అశాంతిని సృష్టించేందుకు పలు సంస్థలు యత్నం
- నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు
- పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ

హైదరాబాద్,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ టీజీఎస్పీ పోలీసులు కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో నిరసనలు చేస్తూ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ క్రమశిక్షణా చర్యల పేరుతో 39 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను శనివారం నాడు పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆదివారం నాడు ఏఆర్ ఎస్సై, మరో హెడ్ కానిస్టేబుల్ సహా ఏకంగా 10 మందిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ వీరి ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. తమకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని బెటాలియన్ పోలీసులు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద

మిగతా 2లో..

జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతా ఏర్పాట్లలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సీఎం ఇంటివద్ద బందోబస్తు విధులు నిర్వహించిన బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ తప్పించింది. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందితో భద్రత కల్పించింది. సీఎం ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్పీ సిబ్బందిని మార్చి ఏఆర్ సిబ్బందిని నియమించారు. గత కొన్ని రోజులుగా బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ మార్పులు చేశారు. హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు నిరసనలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో ఉన్నతాధికారులు కీలక మార్పులు చేశారు.

ఆర్మీ వాహనంపై ఉగ్రవాదుల దాడి

ఆర్మీ వాహనంపై పలు రౌండ్లు కాల్పులు వెంటనే అప్రమత్తమైన అధికారులు

శ్రీనగర్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) : జమ్ము కశ్మీర్‌లో వరుస ఉగ్రదాడి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవలే కాలంలో ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఎక్కడో ఒకచోట భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడుతున్నారు. తాజాగా అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం కలకలం సృష్టించింది. ఆర్మీ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం.. అఖ్నూర్ సెక్టార్ ప్రాంతంలో సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్మీ వాహనంపై పలు రౌండ్లు కాల్పులు జరిపిన ఉగ్రవాదులు అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ఉగ్రవాదుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఉగ్రవాదిని

మిగతా 12లో..

నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత

- అమితాబ్ బచ్చన్‌పై చిరంజీవి పొగడ్తలు
- చిరంజీవికి అక్కినేని పురస్కారం అందచేత
- అమితాబ్ చేతులమీదుగా అవార్డు ప్రదానం
- ఎఎన్నార్‌తో సరితూగడం ఎవరికైనా కష్టమే
- అక్కినేని అవార్డు ప్రదానోత్సవంలో అమితాబ్

హైదరాబాద్,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి): నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత అమితాబ్ బచ్చన్ అంటూ..ఆయనకు అగ్ర నటుడు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. నాకు ఎప్పుడు ఏ మంచి జరిగినా, నాకు ఎప్పుడైనా అవార్డు వచ్చినా ఆయన నుంచే తొలుతగా నాకు శుభాకాంక్షలు వస్తాయని గుర్తుచేసుకున్నారు. కొన్నిసార్లు ఇలా వచ్చి ఆశీర్వదిస్తుంటారు. ఆయన లాంటి బిగ్ స్టార్ నాకు ఈ అవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం అని ప్రముఖ కథానాయకుడు చిరంజీవి అన్నారు. ఏఎన్నార్ జాతీయ పురస్కారాన్ని ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా అందుకున్న తర్వాత చిరంజీవి మాట్లాడారు. అన్నపూర్ణ స్టూడియలో అట్టహాసంగా అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ క్రమంలో ఏఎన్నార్, అమితాబ్‌తో తన అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. పద్మ భూషణ్ అవార్డు వచ్చినప్పుడు నన్ను సినిమా పరిశ్రమ సన్మానించింది. ఆ సమయంలో అమితాబ్ నా గురించి 'చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా' అని చెప్పారు.

మిగతా 2లో..

రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు?

11నెలల పాలనలో అన్నీమోసలే

నిరుద్యోగులకు భృతిలేదు.. నియామకాలు లేవు

ఫీజు రియంబర్స్‌మెంట్, రైతుభరోసా ఏమైంది?

ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడిచేస్తోంది

రేవంత్ పాలనపై హరీష్‌రావు మండిపాటు

పోలీసులపై ఎందుకీ కక్ష

ఆ పదిమందిని వెంటనే సర్వీసులోకి తీసుకోండి

రేవంత్ సర్కార్‌కు హరీష్‌రావు డిమాండ్

హైదరాబాద్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు

మిగతా 2లో..

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి
- నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు
- రాష్ట్ర రెవెన్యూ శాఖలోనూ ప్రక్షాళన

హైదరాబాద్,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి): తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితులయ్యారు. బదిలీ అయిన ఐఏఎస్‌ల వివరాలను పరిశీలిస్తే.. టి.కె.శ్రీదేవి - పురపాలక శాఖ డైరెక్టర్, మంద మకరందు - సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్, జెడ్.కె. హనుమంతులు - పర్యాటకశాఖ డైరెక్టర్, దేవాదాయశాఖ సంచాలకులుగా జెడ్.కె. హనుమంతులకు అదనపు బాధ్యతలు, శశాంక- రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్, ఎస్.హరీశ్ - ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్, హరీశ్‌కు విపత్తు నిర్వహణశాఖ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు, వినయ్‌కృష్ణారెడ్డి - ఆర్ అండ్ ఆర్ భూసేకరణ కమిషనర్, ఆయేషా మస్రత్ - వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి,

మిగతా 2లో..

భద్రాచలం ప్రసాదం నెయ్యి స్వచ్ఛమే

భద్రాచలం,అక్టోబర్28(ప్రజాజ్యోతి): భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి నివేదనకు, ప్రసాదాల కోసం వాడే ముడిసరకులు నాణ్యమైనవేనని హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీ నిర్ధరించింది. తిరుమలలో లడ్డూ తయారీకి కల్తీ నెయ్యిని వినియోగించారంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో భద్రాచలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవి అప్రమత్తమయ్యారు. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ఉపయోగించే ముడిసరకుల

మిగతా 12లో..

యాప్‌తో రహస్య కెమెరాలకు చెక్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) : బెడ్రూం కార్యకలాపాలు ఇటీవల సోషల్ మీడియాకెక్కి పరువును గంగపాలు చేస్తున్నాయి. ఈ ప్రైవేటు కార్యం రహస్య కెమెరాలకు చిక్కడంతో బోల్డన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. దీంతో మధురంగా ఉండాల్సిన ఏకాంత క్షణాలు చేదు గుళికలుగా మారిపోతున్నాయి. అయితే, ఇకపై ఎలాంటి బెరుకు లేకుండా, తమను ఫొటోలు, వీడియోలు తీస్తారన్న

మిగతా 12లో..

రాజ్‌పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరుకాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

హైదరాబాద్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది. కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ

మిగతా 2లో..

సంపాదకీయం

డిజిటల్ అరెస్ట్‌లు.. పారాహుషార్!

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయోగించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు.వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

వాణిజ్య పన్నులశాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు, కె. చంద్రశేఖర్‌రెడ్డి - డెయిరీ కార్పొరేషన్ ఎండీ, ఎస్. దిలీప్‌కుమార్ - నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్, సోని బాలదేవి - క్రీడాశాఖ సంచాలకులు (అదనపు బాధ్యతలు) కొర్రా లక్ష్మి - రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండీ, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా కొర్రా లక్ష్మికి అదనపు బాధ్యతలు,ఎన్. క్షితిజ - ఎస్సీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ, సుభద్రా దేవి - జీహెచ్ఎంసీ అర్బన్ ఫారెస్టీ అదనపు కమిషనర్, జి.జ్ఞానేశ్వర్ - వికారాబాద్ డీఎఫ్ఓగా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్?వర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

రాజీపాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు దుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

సిఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

మొదటిపేజీ తరువాయి..

ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జనవరిలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతా సిబ్బందిని మార్చివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పుడు ఉన్న భద్రతా సిబ్బందిలో ఎక్కువ మంది గత సీఎం కేసీఆర్ వద్ద పని చేసిన వారే. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం, ఆయనకు సంబంధించిన వ్యక్తిగత, అధికారిక సమాచారం బయటకు వెళ్తోందని మార్పులు చేశారు. పాత వారిని తొలగిస్తూ కొత్త భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అయితే సమాచారం బయటకు వెళ్లడంపై సీఎంవో, ఇంటెలిజెన్స్ అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అప్పుడు భారీగా మార్పులు చేశారు. అలాగే ప్రస్తుతం టీజీఎస్పీ పోలీసుల నిరసనల నేపథ్యంలో ఉన్నతాధికారులు ముందుగానే అప్రమత్తం అయ్యారు. హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు?

మొదటిపేజీ తరువాయి..

ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷-డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు. పది మంది పోలీసులను సర్వీస్ నుంచి తొలగించడంపై సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే కానిస్టేబుళ్లను సర్వీస్ నుంచి తొలగించడం హేయమైన చర్య అని విమర్శించారు. తాను పోలీసు కుటుంబం నుంచి వచ్చానని, పోలీసుల కష్టాలు తనకు తెలుసని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఊదరగొట్టారన్గి ÷రైయ్యారు. అధికారం లేకుంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఇంకో మాటనా అని ప్రశ్నించారు. పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని, వారి ఆవేదన ఎందుకు అర్థం చేసుకోవడం లేదని నిలదీశారు. భేషజాలు పక్కన పెట్టి టీజీఎస్పీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని అన్నారు. 10 మందిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించు కోవాలని చెప్పారు. సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్లను కూడా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే 10 మంది కానిస్టేబుళ్లను సర్వీస్ నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. నేను పోలీసు కుటుంబం నుండి వచ్చిన. పోలీసుల కష్టాలు నాకు తెల్సు. ఇంట్లో భార్య, బిడ్డలు పడే బాధ నాకు తెలుసు.. అంటూ ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి గారు.. అధికారంలోకి వచ్చాక పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నలు గగుప్పించారు. 10 మందిని ఉద్యోగం నుండి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకొని, సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్లను కూడా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలు తిరస్కరణ

మొదటిపేజీ తరువాయి..

తిరస్కరించింది. దీంతో విద్యుత్తు ఛార్జీల పెంపునకు బ్రేక్‌పడింది. సోమవారం ఎర్రగడ్డలోని విద్యుత్తు నియంత్రణ్ భవన్‌లో ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు, సభ్యులు బండారు కృష్ణయ్య, మనోహర్‌రాజులు ఈఆర్సీ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. డిస్కంలు ప్రతిపాదించిన ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించామని, ఛార్జీల్లో ఎలాంటి మార్పులుండవని ప్రకటించారు. అయితే కొన్ని కేటగిరిల్లో మార్పులతో 0.47శాతం టారిఫ్ రేట్లు పెరిగాయని వారు వివరించారు. దీంతో సామాన్య, మధ్యతరగతి వారిపై భారం పడదని వివరించారు. అయితే కొన్ని కేటగిరి వినియోగదారుల ఫిక్స్‌డ్ ఛార్జీలను పెంచినట్లు తెలిపారు.

కాళేశ్వరం డీపీఆర్‌కు కేసీఆర్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన అంశాలపై విచారణ సాగింది. ఇందుకు సంబంధించిన దస్త్రాలను కమిషన్‌కు అందించారు. కాళేశ్వరం డిజైన్లన్గు ÷నైల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన దస్త్రాలు, మూడు బ్యారేజీల వివరాలను సమర్పించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత

మొదటిపేజీ తరువాయి..

ఆ మాటలు విన్నాక నాలో చిన్న వణుకు కనిపించింది. నా నోట మాట రాలేదు. నా మనసు అమితానందంతో నిండిదిపోయింది. ఆ రోజు ఆయనకు ధన్యవాదాలు సరిగా చెప్పానో లేదో గుర్తులేదు. అప్పుడు నా పరిస్థితి అలాంటిది. ఇండియన్ సినిమాకి బాద్‌షా, షెహన్ షా, చక్రవర్తి అయిన అమితాబ్ బచ్చన్ నోటి నుంచి ఆ మాటలు రావడం అంటే ఎంత పెద్ద విషయమో కదా. ఆయన మాటలు నన్ను ఎంతో ప్రోత్సాహం ఇచ్చాయి. ఆయన మాటలు నాకు ఎంతో విలువైనవని చిరంజీవి చెప్పారు. నేను 1990లో హిందీలో తొలి సినిమా (ప్రతిబంధ్) చేసినప్పుడు అమితాబ్‌కు చూపించాను. ఆయన సినిమా చూస్తున్నంతసేపూ చాలా ఆందోళనగా ఉన్నాను. ఆయనకు నచ్చుతుందో లేదో అని అనుకుంటూ ఉన్నా. సినిమా అయ్యాక ఆయన వచ్చి 'శక్తివంతమైన నటన నీది, సమాజానికి అవసరమైన సినిమా ఇది' అని మెచ్చుకున్నారు. ఆ మాటలు నాకు ఎంతో శక్తినిచ్చాయి. ఆ సమయంలో నేను పిల్లాడిని అయిపోయి ఆయన మాటలకు సంతోషించాను. నా కెరీర్ ప్రారంభం నుంచి ఆయన నన్ను ప్రోత్సహిస్తున్నారు. ఆయన 70వ జన్మదినం సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లినప్పుడు, మా ఇంట్లో శుభకార్యాలకు వచ్చినప్పుడు ఆయన నాపై ఎంతో ప్రేమ చూపిస్తారని తెలిపారు. 'సైరా'లో నా గురువు పాత్ర కోసం అమితాబ్ బచ్చన్‌ను ఎలా సంప్రదించాలా? అని సినిమా టీమ్ ఆలోచిస్తుండగా.. నేను ఆయనకు ఓ మెసేజ్ చేశాను. ఆయన నుంచి రిప్లయ్ రాకపోతే అక్కడితో ఆ ప్రయత్నం ఆపేద్దాం అనుకున్నాను. కానీ ఆయన వెంటనే రెస్పాండ్ అయ్యారు. దాంతో నేను సినిమాలో పాత్ర కోసం చెప్పాను. సినిమాలో మీరు నాకు గురువుగా నటించాలి అని కోరాను. దానికి ఆయన 'నేను చేస్తాను' అని చెప్పారు. మీ కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలి అని అడిగాను. దానికి ఆయన 'నా గురించి ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయనక్కర్లేదు. నేను నా గురించి చూసుకుంటాను' అని చెప్పారు. అదీ ఆయన గొప్పతనం. సినిమా ఆఖరి రోజు 'ఫార్మాలిటీస్' (పారితోషికం) గురించి మొహమాటపడుతూ అడిగాను. దానికి ఆయన 'ఫార్మాలిటీస్ ఏమీ అక్కర్లేదు. నువ్వు నా స్నేహితుడివి. నీ మీద ప్రేమాభిమానాలతో ఈ సినిమా చేస్తున్నాను. నన్ను ఇన్‌సల్ట్ చేయొద్దు' అని అన్నారు. అది ఆయన నా మీద చూపించే అభిమానం అని 'సైరా' రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరంజీవి. అమితాబ్ నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. అందరి ముందు నా మనసు లోతుల్లోంచి చెబుతున్న మాటలు ఇవి. నేను మీకు ఏమి తిరిగి ఇవ్వగలను. మీకు ధన్యవాదాలు చెప్పడం తప్ప. మీకు ఆ దేవుడు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.

'తెలుగులో ఇంట గెలిచి రచ్చ గెలవాలి అని ఓ నానుడి ఉంది. నా విషయంలో రచ్చ గెలిచి ఇప్పుడు ఇంట గెలిచాను ఏమో అనిపిస్తోంది. నటుడిగా నేను ఎదుగుతున్న సమయంలో బయట ప్రేక్షకులు, సన్నిహితుల నుంచి ప్రశంసలు వచ్చేవి. అయితే ఇంటికి వెళ్లినప్పుడు మా నాన్న సినిమాలు చూసి పొగుడుతారేమో అని అనుకునేవాణ్ని. మా నాన్నకు నటన అంటే చాలా ఇష్టం. అలాంటి మా నాన్న నన్ను ఎందుకు పొగడరు అనిపించేది. ఓ రోజు ఇంటికి వెళ్లినప్పుడు నా కవర్ పేజీలతో కొన్ని పుస్తకాలు చూస్తున్నారు. నేను వెళ్లేసరికి తీసి పక్కన పడేశారు. 'ఫొటోలు బాగున్నాయిరా' అని ఓ మాట అంటారేమో అని అనుకున్నాను. కానీ ఆయన అలా అనలేదు. లోపలకు అమ్మ దగ్గరకు వెళ్లి.. 'ఏంటమ్మా నాన్న ఎప్పుడూ నా గురించి ఓ మాట అనరు, బాగుందని కూడా చెప్పరు' అని అడిగాను. బయట రచ్చ ఎంత గెలిచినా సరే.. ఇంట గెలవడం లేదు అనిపిస్తోంది అని అన్నాను. దానికి అమ్మ 'లేదురా నాన్న చాలా పొగుడుతారు. ఏం చేశాడు నా కొడుకు, అదరగొట్టేశాడు' అని అంటుంటారు అని చెప్పింది. మరి నా దగ్గర ఆ మాటలు అనొచ్చు కదా అని అమ్మను అంటే 'బిడ్డల్ని తల్లిదండ్రుల్ని పొగడకూడదు. అది వారికి ఆయుక్షీణం అని అమ్మ చెప్పింది అని చిరు తెలిపారు. సినిమా పరిశ్రమలో నేను తొలుత రచ్చ గెలిచాను. నా ఇల్లు అనుకునే పరిశ్రమలో నాకు ఆ అవకాశం టాలీవుడ్ వజ్రోత్సవాల సమయంలో వచ్చింది. లెజండరీ పురస్కారం ప్రదానం చేయబోయారు. ఆ సమయంలో

దండారి సంబరం

ప్రజాజ్యోతి, దండేపల్లి :
దండారీ వేడుకల్లోభాగంగా గుస్సాడి నృత్యాలు, తుండుం, కాలికొం, పిప్రి వాయిద్యాలు, దరువు చప్పుళ్లుఉత్సాహాన్ని నింపాయి.దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరంలోని ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవం పద్మల్పురి కాకో ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధప్రాంతాల నుంచి తరలివచ్చిన ఆదివాసీలు

ఆలయానికి చేరుకొని సంప్రదాయ బద్ధంగా పూజలు చేశారు. దండారీ ఉత్సవాల్లో భాగంగా భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయం వద్ద సందడిగా మారింది. ముందుగా గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేశారు. పద్మల్పురి కాకోఅమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, మేకలు, కోళ్లుబలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం సమీ పంలో వంటలు చేసుకొని సామూహిక భోజనాలుచేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, డీసీపీ ఎక్కడి భాస్కర్, సీఐ నరేందర్, ఎస్సై ఉదయ్ కిరణ్ తో పాటు పలువురు ప్రముఖులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుడిమెత సోము, మాజీసర్పంచ్ చిట్ల మంజుభార్గవి, రాయి సెంటర్ జిల్లా సభ్యుడు పెందురు రాంపటేల్, తుడం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు పుర్క బాపురావు, పర్దాన్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆడాయి కాంతారావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కన్నాక జంగు, ఆదివాసీ నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు ఉన్నారు.

చివరి విడత పీజీ సీట్ల కోసం నవంబర్ 1 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ ఇన్చార్జి మేడ తిరుపతి

బెల్లంపల్లి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే కాకతీయ యూనివర్సిటీ పీజీ రెగ్యులర్ కోర్సులలో అడ్మిషన్ కోసం చివరి విడతలో భాగంగా నవంబర్ 1వ తేదీ లోగా ఆన్లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం సిపిగెట్-2024 ఉత్తీర్ణులైన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ ఇన్చార్జి మేడ తిరుపతి తెలిపారు. ఇక్కడ ఎంఏ పొలిటికల్ సైన్స్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎం.కామ్ కోర్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను సిపి గెట్ పిజి ఎంట్రన్స్ పరీక్షను రాసిన విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

వారు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు:
మొదటి, రెండవ విడతల పీజీ అడ్మిషన్లలో ఇతర పీజీ కళాశాలల్లో చేరిన విద్యార్థులు సైతం చివరి విడతలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడానికి వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ చెప్పారు. ఇందుకు గాను నవంబర్ 1 లోపు రిజిస్ట్రేషన్ చేసుకొని, నవంబర్ 1 నుంచి 4వ తేదీలోపు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని సూచించారు. నవంబర్ 8న చివరి విడత పీజీ సీట్ల కేటాయింపు ఉంటుందని, సీట్లు పొందిన వారు 12వ తేదీలోపు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్లలో 9959269975, 9948075400, 9959539369, 7780418194 సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

క్రీడలు మేలుచేస్తాయి

మందమర్రి , అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :
మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో సోమవారం ఫుట్ బాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. డబ్ల్యూ.పి.ఎస్ అండ్ జి.ఏ ఆధ్వర్యంలో 60వ వార్షిక క్రీడలలో భాగంగా నిర్వహించిన టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా కే.కే డిస్పెన్సరీ ఇంచార్జ్

నాగేశ్వరావు, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సర్యనారాయణ పాల్గొన్నారు. టోర్నమెంట్ లో విజేతలుగా మందమర్రి గ్రూప్ మరియు రన్నర్స్ గా బెల్లంపల్లి జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా నాగేశ్వరరావు, సత్యనారాయణలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డి బలరాం నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని గుర్తుచేశారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అందుకు అవసరమైన సహాయసహకారాలు అందించాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి తోడ్పడతాయని ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమమంలో అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, ఏఐటీయూస్ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, బాణయ్య, క్రీడల కోఆర్డినేటర్ ఎస్ శివ కృష్ణ, జనరల్ క్యాప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వెంకటస్వామి(కాకా) పేరు తీర్మానం రద్దు చేయాలి

ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకమిటి డిమాండ్

బెల్లంపల్లి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిన్న బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే,కలెక్టర్, మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్లో ప్రజాసమస్యలు,కూరగాయల మార్కెట్ సమస్యలు కోకొల్లలుగా ఉంటే వాటిని మరిచి కూరగాయల మార్కెట్ కు గడ్డం వెంకటస్వామి(కాకా)పేరు పెట్టాలని తీర్మానం చేయడం,అందులో అంబేద్కర్ పేరు ప్రస్తావనలోకి వచ్చిన ప్పుడు ఎమ్మెల్యే గారితో సహా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అంబేద్కర్ పెరు పెట్టాలని తీర్మానం చేయాల్సి ఉండగా కాంగ్రెస్ నాయకుని పేరు తీర్మానించడం ఇది అనాలోచిత విధానానికి నిదర్శనమని,ఎన్నో దశాబ్దాల నుండి దళిత నియోజక వర్గం బెల్లంపల్లి అని,సామాజిక, విప్లవ, దళిత పోరాటాలకు కేంద్రం బెల్లంపల్లి అని, వ్యక్తుల పేరు కాకుండా వ్యవస్థ మార్పు కోసం దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ

మేధావి,రిజర్వేషన్ల ప్రధాత, రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడు,కొందరివాడు కాదని పేరు కూరగాయల మార్కెట్ కు పెడితే ఈ నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలు,అన్ని పార్టీల,ప్రజాసంఘాల,కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు,విద్యా,వ్యాపార,వాణిజ్య,స్వచ్ఛందసంస్థలు ఏకీభవిస్తారని,ఆమోదిస్తారని,హర్షిస్తారని,వెంకటస్వామి అనే వ్యక్తి బెల్లంపల్లికి చేసింది ఏమి లేదని,స్థానికుడు కూడా కాదని,ఎక్కడో హైదరాబాద్ లో నివసించిన వెంకటస్వామి పేరు అధికారం ఉంది కాదా అని అధికార కాంగ్రెస్ నాయకుల మెప్పులు పొందడానికి మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం చేయడం ఇది చాలా వింతగా,విడ్డురంగా,విచిత్రంగా ఉందని,దళితనియోజకవర్గంలో వుంటూ ప్రపంచ మేధావి అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ఫలితాలను అనుభవిస్తూ ఎన్నో దశాబ్దాల నుండి ఎస్.సి నియోజకవర్గమైన బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టకపోవడం ఆయనను అవమానపరిచినట్టవుతుందని, అంబేద్కర్ కు సముచిత స్థానం కల్పించకపోత అంబేద్కర్ ను ఆరాధించే అంబేద్కర్ వాదుల మనోభావాలను దెబ్బ తీసినట్టవుతుందని,ఏ పార్టీ అధికారంలో ఉంటే అధికార బలం ఉంది కదా అని ఆ పార్టీ నాయకుల పేర్లు పెట్టడం సరైంది కాదని,సంబంధిత అధికారులు, బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు మరోసారి ఆలోచించి కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని ,లేనియెడల ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల,పట్టణ కార్యదర్శులు ఆరెపల్లిరమేష్,సతీష్,సాయి,శేఖర్,అరుణ్,రాకేష్,రవి,ంజు తదితరులు పాల్గొన్నారు

అవినీతి నిర్మూలనకు పాటుపడుదాం...

మందమర్రి , అక్టోబర్ 28(ప్రజాజ్యోతి) :
మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర విజిలెన్స్ కమిషనర్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే సింగరేణి సంస్థలో కూడా 28వ తేదీ నుండి 3వ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు అన్ని గనులు డిపార్ట్మెంట్లో జరుపుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశానుసారం 1987 సంవత్సరం నుంచి సింగరేణి కంపెనీలో నిఘా విభాగం (విజిలెన్స్ విభాగం) ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సంస్థ అధినేత చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆధ్వర్యంలో వారం రోజులపాటు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం జరుగుతాయని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగులందరినీ చైతన్యపరిచి అవినీతి నిర్మూలనలో అందరినీ భాగస్వాములను చేయుటే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు యొక్క ముఖ్య ఉద్దేశమనీ అన్నారు. సంస్థలో అక్రమాలు జరిగితే బాధ్యతగా విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించే వారి పేర్లు గోప్యంగా ఉంటాయని స్పష్టం చేశారు. దేశ ప్రగతికి అనారోగ్యంగా మరీనా అవినీతిని నిరోధించు బాధ్యత అందరి పై ఉందని అన్నారు. విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా ఉద్యోగులకు, అధికారులకు వ్యాసరచన పోటీలు, సింగరేణి పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించడం

జరుగుతుందని అన్నారు. అనంతరం ఉద్యోగులు అధికారులు సిబ్బందిచే విజిలెన్స్ సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ %ూ%. శ్యాంసుందర్, ఐ ఈ డీ, డి జి యం రాజన్న, డివై.పి యం ఆసిఫ్ మరియు జి యం ఆఫీస్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు..

మందమర్రి , అక్టోబర్ 28(ప్రజాజ్యోతి) :
మందమర్రి సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కేంద్రంగా మారిన

స్థలాలను జాతీయ రహదారుల బృందంతో కలిసి సోమవారం సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, అదేవిధంగా వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను, కాంతి దీపాల ఏర్పాటు గురించి అధికారులతో సిఐ చర్చించారు. జాతీయ రహదారి సమీపంలోని గ్రామాల ప్రజలతో సిఐ మాట్లాడుతూ రహదారి నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని, రైతులు వారి యొక్క పశువులను రోడ్డు, రహదారి పై విడిచిపెట్టరాదని గ్రామస్థులకు సూచించారు. ఈ పరివేక్షణలో రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్, మందమర్రి ఎస్సై ఎస్.రాజశేఖర్, జాతీయ రహదారి బృందం సునీల్, మహేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ టౌన్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):
ప్రజా సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఒకే సమస్యపై ప్రజలు మళ్లీమళ్లీ దరఖాస్తులు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని, దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్

కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నీళ్ళు రాక నరకయాతన

బెల్లంపల్లి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):
నెన్నెల మండలం కోణంపేట పెద్ద సమస్యల కోటగా మారుతుంది ఎన్ని సామాజిక కార్యక్రమాలు చేసినా అధికారులు పట్టించు కోరు 10 రోజుల నుండి నల్ల నీళ్ళు రాక నరక యాతన పడుతున్నారు, ఊర్లో ఇద్దరు చని పోయి ఉన్నారు

కార్యక్రమాలకు ఇబ్బంది అవుతున్నా కనీసం పంచాయితీ కార్యదర్శి ,సిబ్బంది పట్టించుకోవడం లేదు నీళ్ళు కల్తీ అయ్యి విష జ్వరాల బారిన పడిన పట్టించుకునే నాథులు లేరు , మల్టీ పర్పస్ వర్కర్స్ కేవలం నాయకుల మాటలే ఉంటూ వాళ్ళ ఇంటి వద్ద పని చేస్తున్నారు,ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్ ఉన్నప్పటికీ నిరుపయోగం , ప్రయివేటు ట్రాక్టర్ లతో పనులు చేపిస్తూ నిధులు వృధా చేస్తున్నారు, రాజకీయ నాయకుల మాటలు వింటూ ప్రజలను గాలికి వదలేస్తున్నారు. పంచాయితీ కార్యదర్శి పై మరియు మల్టీ పర్పస్ వర్కర్స్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

గిరిజనుల సమస్యలు పరి ష్కారానికి చర్యలు

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 28,(ప్రజాజ్యోతి)
గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజె క్టు అధికారి ఖుష్బు గుప్తా అధి కారులను

ఆదేశించారు. సోమ వారం ఉట్నూర్ ఐటీడీఏ కా ర్యాలయ ఛాంబర్ లో నిర్వ హించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీక రించారు.ఉట్నూర్ మండలం దాంతనపల్లి గ్రామానికి చెందిన రామస్వామి తనకి పెన్షన్ కల్పించాలని, జన్నారం మండ లం మురిమడుగు గ్రామానికి చెందిన రాహుల్ తనకి వికాసం పాఠశాలలో అడ్మిషన్ కల్పిం చాలని, తిర్యాణి మండలం మొర్రిగూడ గ్రామానికి చెందిన టెకం రాజు తనకు ఏడ్ల పథకాల మంజూ రు, వ్యవసాయ, రెవెన్యూ శాఖ లకు సంబందించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దర ఖాస్తులు సమర్పించారు. సమ స్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబం ధిత శాఖ అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ జనరల్ వసంతరావు, ఏవో దామోదర స్వామి, ఐసిడి ఎస్సి ఉమాదేవి, జేడీఎం నాగ భూషణం, డిపిఓ ప్రవీణ్, మేనే జర్ లింగు తదితర అధికారు లు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా బ్రిడ్జి నిర్మాణం.. కూల్చివేత

బెల్లంపల్లి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):
మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో కాసిపేట మండలం పెద్దనపల్లి

గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా చేపట్టిన బ్రిడ్జిని ఆదివారం సాయంత్రం ఇరిగేషన్ అధికారులు ఎక్సవేటర్ తో రెండు వైపులా కూల్చి వేశారు. కొద్దిరోజుల కిందట స్థానికంగా ఉన్న చర్చి నిర్వాహకులు తమ వేదిక వద్దకు వెళ్లేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఈ వ్యవహారంపై ఒక పార్టీకి చెందిన నాయకుడు పెద్ద ఎత్తున బెల్లంపల్లిలో ఆందోళన చేశాడు. నెట్టింట్లో వైరల్ కావడంతో పాటు పలు పత్రికల ద్వారా విషయం వెలుగులోకి రావడంతో అధికారులు దీనిపై స్పందించారు. ఎట్టకేలకు ఇరిగేషన్ అధికారులు బ్రిడ్జి రెండు వైపులా నిర్మాణాన్ని కుల్చివేశారు. అయితే బ్రిడ్జిని పూర్తి దశలో కూల్చివేయాలని పలువురు కోరుతున్నారు.

ఊట్నూర్ ఐటిడిఏ పరిధిలోని ప్రతి దండారికి రూ 15 వేలు

ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి):
సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూర్ పరిధిలోని ప్రతి దం డారికి 15 రూపాయల చొప్పున కేటాయించడం జరిగిందని స మగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉ ట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలి పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉమ్మ డి ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సహకారంతో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ పరి ధిలోని 1 వేయి గ్రామాలలో దం

డారికి 15 వేల రూపాయల చొ ప్పున ప్రభుత్వం 1 కోటి 50 లక్ష ల రూపాయలు దీపావళి కాను కగా కేటాయించడం జరిగిందని తెలిపారు.ఆదివాసి, గిరిజన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, కాపాడుకుంటూ భా వితరాలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసు కుంటుందని తెలిపారు.

బాసర అమ్మవారి సన్నిధిలో బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

ముధోల్,అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)
దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ గోపీశెట్టి నిరంజన్ కమిషన్ సబ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో కమిషన్ ఛైర్మన్ తో పాటు సబ్యులకు స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్ సబ్యులకు అనంతరం ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు అమ్మవారి ప్రతిమను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఈపీఎఫ్ఓ అవగాహన సదస్సును నిర్వహించిన ఈవో రామ్మోహన్ రెడ్డి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 28:
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవలి మండల కేంద్రంలో శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ నందు సోమవారం రోజున ఈపీఎఫ్ఓ సదస్సును నిర్వహించడం

జరిగినది. ఈపిఎఫ్ఓ మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రవేటు రంగ సంస్థల ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగుల జీవితాలకు కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ భరోసా నిస్తుందని హైదరాబాద్ పిఎఫ్ ఆఫీసు నుండి వచ్చిన ఈవో రామ్మోహన్ రెడ్డి అన్నారు. శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల నందు పిఎఫ్ ఖాతాదారుల సమస్యలపై ఏర్పాటు చేసిన నిధి ఆప్కే నికాత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పీఎఫ్ సభ్యుల ఖాతాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రతినెల 28 వ తేదీన జిల్లాల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ క్యాంపులో ఆన్ క్లెయిమ్స్ దాఖలు చేయడం. జీవన్ ప్రమాణస్థితి సభ్యుల హెల్ప్ డెస్క్ తదితర ఫిర్యాదులు పరిష్కారం ఇక్కడే జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఈపీఎఫ్ఓ ఆఫీసర్ శాంతి స్వరూప్,శివకుమార్ పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి. కరస్పాండెంట్ మధులిక రెడ్డి,ప్రిన్సిపాల్ నందిని కేసి,వైస్ ప్రిన్సిపాల్. ప్రసన్న లక్ష్మి , ఉపాధ్యాయులు పాఠశాల ఉద్యోగస్తులందరూ పాల్గొనడం జరిగినది.

వేలంపాట పెండింగ్ బిల్లులు రూ.3.80 లక్షలు

ఆలయ ఈవో పురేందర్ కుమార్

అలంపూర్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 28:
జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు సంబంధించిన వేలంపాట పెండింగ్ బిల్లులు దాదాపు రూ.3.80లక్షల రూపాయల వరకు రావాల్సి ఉందని ఆలయ ఈవో పురేందర్ కుమార్ సోమవారం తెలిపారు. ఆలయ సముదాయంలో పార్కింగ్, క్యాంటీన్, కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, చీరల వేలం వంటి వాటిని నిర్వహించుకోవడానికి 2023- 24 సంవత్సరానికి సంబంధించి ఆలయ అధికారులు వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక కోటి 76 లక్షల 81 వేల రూపాయలు ఆలయానికి ఆదాయం సమకూరింది. గడువు పూర్తయ్యేలోపు వేలంపాట నిర్వహించిన వారు పూర్తిగా డబ్బులు చెల్లించాల్సి ఉంది. గత సంవత్సరం వేలం పాట పాడిన వారికి కాలపరిమితి ఇంకా నెల సమయం ఉందని ఈవో తెలిపారు. పూర్తిగా కట్టాల్సిన డబ్బులు రూ.3.80లక్షల రూపాయలు దాకా ఉంటుందన్నారు. కొత్తగా నిర్మించిన ప్రసాద్ స్కీమ్ అతిథి గృహంలో అన్నదాన సత్రం నిర్వహించుకోవడానికి ఆలయాలకు కేటాయించినట్లు ఈఓ తెలిపారు. అన్నదాన సత్రం ఆలయాల నుండి ప్రసాద్ స్కీమ్ అత్యధిక గృహానికి మార్చాల్సి ఉందన్నారు. అక్కడ కొంత మెటీరియల్ ఏర్పాటు చేసి వాస్తు హెూమం నిర్వహించాల్సి ఉందన్నారు. అన్నదాన సత్రంలో శుభ్రం చేయడానికి కొంత సిబ్బందిని నియమించుకోవాల్సి ఉందన్నారు. ఈ విషయాలపై దేవదాయ శాఖ కమిషనర్ కు పంపడం జరిగింది అన్నారు. పై అధికారుల నుండి సమాచారం వచ్చిన తర్వాత పనులు మొదలు పెడతామనీ ఈవో పురేందర్ కుమార్ తెలిపారు.

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్

గద్వాల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని

కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి(35) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు,ఆర్డిఓ రామచందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు

అలంపూర్, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 28: జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ ఎంపీడీవో కార్యాలయంలో పనిచేసే అధికారులు సమయపాలన పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తుంది. సోమవారం ఉదయం 11 గంటలు గడిచిన జూనియర్

అసిస్టెంట్ మహేష్, ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు మాత్రమే ఉన్నారు. మండలంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా ? దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ఏ అంశాలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు? కమిటీలు తదితర వివరాలను ఎవరిని అడగాలో తెలియడం లేదనీ ప్రజలు ఆపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అఖిల భారత పశు గణనను పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రజా జ్యోతి ప్రతినిధి
21వ అఖిల భారత పశుగణనగోడ పత్రికను జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ ఆవిష్కరించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు పశు సంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన పశుగణన కార్యక్రమ గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,21వ, అఖిల భారత పశు గణన- తెలంగాణ సర్వే కార్యక్రమం జిల్లాలో ఈ నెల 25 నుండి ఫిబ్రవరి 28,2025 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రక్రియలో ఆవులు, గేదెలు,గొర్రెలు,కోళు ళ,మేకలు, ఇతర జంతువుల సమాచారాన్ని డిజిటల్ పద్ధతిలో మొబైల్ అనువర్తనం ద్వారా నిక్షిప్తంగా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 12 మండలాలకి గాను ఒక నోడల్ ఆఫీసర్,12 మంది సూపర్వైసర్లు, 44 మంది ఎన్యుమేరేటర్లు కలిసి జిల్లాలోని ప్రతి నివాస గృహాన్ని సందర్శించి పశు ఘనణ వివరాలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి వివరాల సేకరణలో ప్రజా ప్రతినిధులు,పాడి రైతులు, పశు పోషకులు,గొర్లకాపర్లు ప్రతి ఒక్కరు సహకరించి కచితమైన సమాచారాన్ని అందించాలన్నారు.

పశు గణన వివరాల ద్వారా మాంసం గుడ్డు,పాల ఉత్పతులు గుణించి పశు సమవర్ధక రంగాబివ్రుద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు చేసుకోడానికి తోడ్పడుతుందని అన్నారు. తద్వారా భారత దేశ స్తూల జాతీయ ఉత్పత్తి (జి డి పీ) పెంచడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,ఆర్ డి ఓ రామచందర్,పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు,మత్స శాఖ అధికారి షకీలా భాను, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ శ్రీధర్ రెడ్డి, వైద్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెట్లు ప్రగతికి తొలి మెట్టు

పుట్టిన రోజున ప్రతీ వ్యక్తి ఒక మొక్క నాటాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
రాబోయే తరాలు మనుగడ సాధించాలన్న, చెట్లే ప్రగతికి తొలి

మెట్లుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు, అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి తనపుట్టిన రోజున ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజున కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు కలెక్టర్ పుట్టినరోజు సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా క్యాంప్ కార్యాలయంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు . తదనంతరం కలెక్టర్ పుట్టినరోజు సందర్భంగా వేద పండితులు ఆయురారోగ్యంగా ఉండాలని, ఆశీర్వచనాలను అందజేశారు. అదనపు కలెక్టర్లు కె సీతారామారావు, దేవ సహాయం వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది, ప్రముఖులు తదితరులు కలెక్టర్ బాదావత్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

జోగులాంబ గద్వాల జిల్లా క్షేత్రస్థాయిలో ముగిసిన ట్రెనీ సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన

గద్వాల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):
సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఆల్ ఇండియా

సర్వీసెస్(ఏ ఐ ఎస్), సెంట్రల్ సివిల్ సర్వీసెస్(సి సి ఎస్) 25 మంది శిక్షణాధికారులతో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సమావేశం నిర్వహించారు.
గత వారం రోజులుగా జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ ప్రభుత్వ పథకాలు,గ్రామాల్లో జరిగే కార్యక్రమాలు, ఇతర ప్రభుత్వ విభాగాల తమ పరిశీలన ఫలితాలను, అనుభవాలను కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అభినందిస్తూ,ఈ అనుభవాలు మీ భవిష్యత్ ఉద్యోగ జీవితంలో ఉపయోగపడతాయని,ప్రజాసేవ కోసం ఇది మంచి శిక్షణగా నిలుస్తుందని అన్నారు. అలాగే శిక్షణాధికారులు మాట్లాడుతూ, గ్రామాల్లో జరుగుతున్న ప్రభుత్వ పథకాలు,పురపాలక సంస్థల పనితీరు,పాఠశాలలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,గద్వాల జిల్లాలోని చేనేత పరిశ్రమ,ఆలయాలు, మార్కెటింగ్,ఉపాధి అవకాశాలు, ప్రసాద్ పథకం,మహిళా శక్తి పథకాలు వంటి అంశాలపై తమకు అవగాహన పెరిగిందని అన్నారు. ఈ క్షేత్రస్థాయి సందర్శన ద్వారా స్థానిక సమస్యలు,పథకాల ప్రభావం గురించి మరింతగా తెలుసుకున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ,ట్రెనీ ఆల్ ఇండియా సర్వీసెస్(ఏఐఎస్),సెంట్రల్ సివిల్ సర్వీసెస్(సీసీఎస్) అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను ఏలాంటి ఆలస్యం లేకుండా చట్టపరంగా పరిష్కరించాలి:జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి):
ప్రజల సమస్యలను చట్టపరంగా నిర్ణీత సమయంలో పరిష్కారం చేయాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ బాధితుల నుండి 11ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ,ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది బాధితుల నుంచి అర్జీలను సంబంధిత డి.ఎస్పి,సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించడం జరిగిందనీ,వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. అలాగే కుటుంబంలో వృద్ధులను చూసుకోవాల్సిన బాధ్యత కన్న వారి పై ఉంటుందని, వారి సంరక్షణ గురించి వృద్దులు పోలీస్ అధికారుల దగ్గరకు రావడం బాధాకరమైన విషయం అని అన్నారు. అలాంటి వారికి మరియు కుటుంబ తగాదాలకు పాల్పడే వారికి కౌన్సెలింగ్ ఇవ్వాల్సింది గా అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబందించి 04 పిర్యాదులు, గొడవలకు సంబందించి -02,కుటుంబ తగాదాలకు సంబందించి -02ఇతర అంశాలకు సంబంధించి -03 పిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

కులవృత్తులవారిని ఆర్థికంగా ఆదుకోవాలి: బిసి సంఘం డిమాండ్

నాగర్ కర్నూల్ (టౌన్)
ప్రజా జ్యోతి అక్టోబర్ 28:
కుల వృత్తుల వారిని హార్దిక ఆదుకోవాలని బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ డిమాండ్ చేశారు. సోమవారం

జిల్లా కేంద్రంలోని బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ బ్యాంకులతో సంబంధం లేకుండా బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించాలని కార్పొరేషన్ కు బడ్జెట్ కేటాయించి కుల వృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నందున త్వరితగతిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రంలో నిర్వహించే బీసీ గణనను ప్రభుత్వం పక్షపాతంగా నిర్వహించాలని బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు అన్యాయం చేసే ఈ డబ్ల్యూ ఎస్ ను రాష్ట్రంలో నిలిపి వేసే వరకు పోరాటాలు చేస్తామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కులగణనతో రాష్ట్రంలోని విద్యా ఉద్యోగ ఉపాధి హార్దిక రాజకీయ సామాజిక స్థితిగతులపై శాస్త్రీయంగా సంపూర్ణ సమాచారం లభ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దన్నోజు అరవింద్ చారి, గొడుగు రాజు, శంకర్, మహమ్మద్ మౌలానా, శ్రీనివాస్, నవీన్, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

గీతా కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం అంకిత భావంతో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి, అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం 56 మంది గీతా కార్మికులకు ఎక్సైజ్ బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కిట్లను గౌడన్నలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,గీత కార్మికుల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం

కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడన్నలకు ఉచితంగా పంపిణీచేస్తుందన్నారు. గౌడన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రస్తుత గవర్నమెంటు గౌడన్నల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సారించి వారి కోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి దానికి గౌడన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ ఆ కిట్లనుఅందజే యనున్నారు. దీనిని దశలవారీగా ట్రైనింగ్ ఇచ్చి,వారికి దశలవారీగా అందజేస్తూ అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్నిప్రవేశపెట్టిందన్నారు. గీత కార్మికుల రక్షణకు కల్వకుర్తి నియోజకవర్గంలో 121 మందికి ప్రభుత్వం ఈ కిట్లు పంపిణీ చేసిందన్నారు ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,ప్రభుత్వ భూముల్లో ఈత,తాటి చెట్లను పెంచేందుకు సర్కార్ ఆలోచిస్తోందన్నారు. ప్రతీ గీత కార్మికుడికి గుర్తింపు కార్డుతో పాటుగా 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పింఛన్ లు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి,బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరామ్,మాజీ సర్పంచ్లు బృంగి ఆనంద్ కుమార్,జిల్లెల్ల రాములు,రవి గౌడ్, రమణ గౌడ్, గీత కార్మిక ప్రతినిధులు పరశురాం గౌడ్, శేఖర్ గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణి కి పది వినతులు

నాగర్ కర్నూల్(టౌన్), ప్రజా జ్యోతి అక్టోబర్ 28:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పది వినతులు వచ్చాయని జిల్లా ఎస్పీ కార్యాలయ పి ఆర్ ఓ కార్యాలయం అధికారులు ప్రకటన తెలిపారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా వినతులను స్వయంగా స్వీకరించారు. ఇందులో తగు న్యాయం గురించి 2 వినతులు భూమి పంచాయతీల గురించి 8 ఫిర్యాదులు వచ్చాయని,ప్రజావాణి లో వచ్చిన వినతులను సంబంధిత ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్ పి అధికారులను అదేశించారు.

జనగామ మున్సిపల్ సర్వసభ సమావేశం

జనగామ టౌన్ అక్టోబర్ 28(ప్రజాజ్యోతి): మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన జరిగిన సమావేశంలో మొదటగా బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ సమావేశానికి సంబంధిత అధికారులు ఎందుకు రాలేదని ఎల్ఆర్ఎస్ విషయంలో సంబంధించిన వివరాలు ఇవ్వాలని అడిగినప్పుడు నిర్లక్ష్యంగా కమిషనర్ సమాధానం చెప్పడంపై పోడియం దగ్గర వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు గౌరవ సభ్యులు అడిగిన దానికి సరైన సమాధానం చెప్పాలని నిలదీశాడు విజయ్ షాపింగ్ మాల్ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ ఇంజన్ ఆలస్యం వల్లే ఎక్కువ నష్టం జరిగిందని మున్సిపల్ సిబ్బంది ని ప్రమాదం జరిగిన చోట పెట్టి సహాయ సహకారాలు అందిస్తే బావుండునని అన్నారు టేబుల్ ఏజెండాలో కొందరి సభ్యులకు మాత్రమే పెట్టడం పట్ల కౌన్సిలర్స్ అందరు కూడా పోడియం దగ్గరికి వెళ్లి కమిషనర్ చైర్మన్ ను నిలదీశారు గుర్రం భూలక్ష్మి మాట్లాడుతూ నా వార్డులో ఎన్నిసార్లు చెప్పినా అండర్ పాస్ వర్కు పూర్తి చేయడం లేదని అదేవిధంగా నా వార్డులో సీసీ డ్రైన్స్ పనులు ఉన్నా పట్టించుకోవడంలేదని వెంటనే పరిష్కరించాలని చెప్పి కోరారు వంగాల కళ్యాణి మాట్లాడుతూ నా వార్డులో టెండర్ అయినా పనులు కావడం లేదని అన్నారు జక్కుల అనిత వాన్కోడు.అనిత మాట్లాడుతూ పేపర్లో వచ్చిన వాటిని పరిశీలించి భవిష్యత్తులో అలా జరగకుండా చూసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పేపర్లో అలా రాయడం కరెక్ట్ కాదని అన్నారు పేపర్లో ఏమి తప్పు వచ్చిందో చెప్పాలని నిలదీశారు గంగారబోయిన మల్లేష్ మాట్లాడుతూ వాటర్ సప్లై లో ఉండవలసిన బిక్షపతిని. శారటేషన్ సెక్షన్ లో వేయడం వల్లే అవినీతి జరుగుతుందని వెంటనే వాటర్ సప్లై సెక్షన్లో మార్చాలని అన్నారు మల్లిగారి చంద్రకళ మాట్లాడుతూ వేరే వారిలో వర్క్ పెడుతున్నారని నా వార్డులో ఎందుకు పెడితే లేరని అన్నారు పేర్ని స్వరూప మాట్లాడుతూ వేరే. వార్డు లో పనులు జరుగుతున్నాయని మేము అడుగుతే డబ్బులు లేవని చెబుతున్నారని మా వార్డు.లో ఎందుకు పనులు కావడం లేదని నిలదీశారు. రామచందర్ మాట్లాడుతూ మున్సిపల్ లో శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారని ఎక్కడెక్కడ పనిచేస్తున్నారని జవాన్లు సరైన పద్ధతిలో పనిచేయడం లేదని నిలదీశారు బండ పద్మ మాట్లాడుతూ కుక్కల బెడద ఎక్కువగా ఉందని గతంలో ఎన్ని సార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని కుక్కల వలన బయటకు రావాలంటే కూడా పిల్లలకు కాకుండా పెద్దలకు కూడా ఇబ్బంది అవుతుందని అన్నారు మంత్రి సుమలత మాట్లాడుతూ ఎజెండాలని అంశాలు అందరికీ సమానంగా పెట్టాలని పక్షవాతం చూపించకూడదని అన్నారు పాండు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్లో సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ప్రజలకు ఇబ్బంది అవుతుందని వెంటనే సౌకర్యాలు కల్పించాలని అన్నారు ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ కోతుల బాధ విపరీతంగా ఉందని వెంటనే పరిష్కరించాలని చెప్పి అన్నారు కమిషనర్ ఒక సందర్భంలో మాట్లాడుతూ కొందరి వలన నేను పనులు చేయలేకపోతున్నానని మీరు సైలెంట్ గా ఉంటే పనులు పూర్తిస్థాయిలో చేయగలరని అన్నారు ఈ సందర్భంగా దాదాపు అందరూ కౌన్సిలర్లు లేసి ఎవరు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని చెప్పాలని నిలదీశారు సమయం వచ్చినపుడు చెప్తానని కమిషనర్ అన్నారు ఎజెండాలు టేబిల్ జెండాల అన్ని అంశాలు పాస్ చేస్తూ ప్రతి వార్డు కు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని తీర్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాంప్రసాద్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు డి ఈ చంద్రమౌళి ఏఈ మహిపాల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య మేనేజర్ రాములు పాటు వైద్య ,ఎలక్ట్రిసిటీ ,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

కేసముద్రంమార్కెట్లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

* సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న

కేసముద్రం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి): కేసముద్రం మండల కేంద్రంలోని రైతు సంఘం,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ లోని పత్తి యార్డును సోమవారం నాడు సందర్శించిన అనంతరం రైతు సంఘం నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మాట్లాడుతూ అకాల వర్షాలతో ఈ ఏడాది పత్తి దిగుబడి చాలా తగ్గిపోయిందన్నారు. మార్కెట్ లేకున్నా బయట కొనుగోలు ఎక్కువయ్యాయని దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర రాకుండా పోతుందని రైతులు నష్టపోతున్నారని అన్నారు. కావున వెంటనే కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి పత్తి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో మారుతినేని పాపారావు, అల్పుగొండ సావిత్ర, నీరుటి జలంధర్, చంద వెంకన్న సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు.

జేబి కల్చరల్ ఆర్ట్ సొసైటీ, వరంగల్ వారి ఆధ్వర్యంలో వార్షికోత్సవం

* కీర్తి పురస్కారం 2024 అవార్డు అందుకున్న బరిగెల వెంకన్న

పర్వతగిరి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) జేబి కల్చరల్ ఆర్ట్ సొసైటీ, వరంగల్ వారి ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఓరుగల్లు జానపద స్వరాల జల్లు గంధర్వులు, కీ శే కునుమల్ల. శంకర్ (వరంగల్ శంకరన్న) ధీకొండ సారంగపాణి గర్నయాదిలో కళాకారులకు,ప్రముఖులకు అభినందన, అవార్డుల, సన్మాన పురస్కారం పద్మ శ్రీ డాక్టర్ నేరేళ్ళ వేణు మాధవ్ కళాప్రాంగణం హన్మకొండ యందు కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రం చెందిన జానపద, ఉద్యమ, సామాజిక చైతన్య గీతాల గాయకుడు బరిగెల వెంకటేశ్వర్లు (వెంకన్న)కు కళారంగలపై దాదాపు 30 సంవత్సరాల అనుభవం ఉన్న విషయాన్ని గుర్తించి కీర్తి పురస్కారం 2024 అవార్డుకు ఎంపిక చేసి ఈ అవార్డును జానపద, సినీగేయ, ఉద్యమ, సామాజిక రచయిత జిల్లా పేరునే ఇంటిపేరుగా మార్చుకున్న వరంగల్ శీనన్న, జానపద, బలగం సినిమాకు సినీ గేయాలందించిన కాశర్ల శ్యామ్ , తెలంగాణ క్రాంతి దల్ వ్యవస్థాపకులు, సినీ చేయు గాయకులు నీరటి ప్రణయ్ కుమార్, జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ వరంగల్ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ హరిత చేతుల మీదుగా శాలువాతో సత్కరించి మెమోంటోతో అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ గాయకు, అవార్డు గ్రహీతలు, జానపద, నృత్యాల కళాకారులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకలు

వెంకటాపురం అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో సోమవారం సమాచార,రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం.మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం.సునీల్ బాబు,మాజీ ఎంపిటిసి గార్లపాటి.రవి,పార్టీ నాయకులు శ్రీరాముల.రమేష్,చిట్టెం.సాయి,పిల్లారిశెట్టి. మురళి,మద్దుకూరి.ప్రసాద్,చిట్టెం.టాకయ్య,అన్వర్ పాష,యాలం.సాయి, గాందెర్ల.నాగేశ్వరరావు యన్నమల్ల.కిరణ్,చిట్యాల.సాగర్, శ్రీను,రమణయ్య కార్యకర్తలు సోదరులు పాల్గొన్నారు.

ఆరోపిత సీఏపై అధికారుల విచారణ

మరిపెడ,అక్టోబర్ 28(ప్రజా జ్యోతి) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని స్వయం సహాయక మహిళా సంఘం స్వాతిముత్యం సీఏ షేక్ మెహరున్నీసా పని తీరు,ఆర్థిక లావాదేవిలాపై ఆరోపణ చేస్తూ ఈ నెల 13వ తేదీన మహిళా సభ్యులు సంబంధిత కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.శ్రీ నిధి రుణాలు, గ్రామ సంఘం లెక్కలు, బ్యాంకు ఋణాలపై కమీషన్లపై ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారు.వీటిపై విచారణ జరిపి సభ్యులను మోసగిస్తున్న సీఏను తొలగించాలని తీర్మాణం చేస్తూ అధికారులకు వినతి అందించారు.ఈ విషయంపై సోమవారం జిల్లా డీపీఎం శ్రీనివాస్ మరిపెడ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రాథమిక విచారణ చేపట్టారు.ఎల్లంపేట గ్రామంలోని అన్ని సంఘాల మహిళలను సీఏలను వేర్వేరుగా విచారణ చేశారు. వారి నుంచి స్టేట్ మెంట్లు రికార్డు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విచారణ పూర్తి చేశామని విచారణ విషయాలు ఉన్నతాధికారులకు నివేదించారు.

బ్యాంక్ నూతన భవనం ప్రారంభం..!

-రైతులకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిచడమే ఏపీజీవీబీ లక్ష్యం...
-ఏజీఎం&లీజినల్ మేనేజర్ జి.పి.ఎస్.చైతన్య కుమార్

సంగెం,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణా వికాస్ బ్యాంకు సంగెం శాఖ బ్రాంచిని సోమవారం రోజున బ్యాంక్ ఏజియం&ఆర్.ఎం.జిపిఎస్ చైతన్యకుమార్ ఆధ్వర్యంలో సంగెం ఎంపీడిఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న నూతన భవనంలోకి మార్చి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ గ్రామీణా వికాస్ బ్యాంకు ఎల్లప్పుడు రైతులకు,మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు.మా బ్యాంక్ సేవలు మండలంలో ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎపీజీవిబి చీఫ్ మేనేజర్ నాగమల్లేశ్వర్,సీనియర్ మేనేజర్ వెంకటాచారి,బ్రాంచ్ మేనేజర్ సుల్తాన్ వెంకయ్య,రాకేష్, విష్ణు వర్ధన్,ఏపీఎం కిషన్,అనిల్ కుమార్ యూనియన్ బ్యాంకు మేనేజర్,మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి-నరహరి,సంగెం మాజీ ఎంపీటీసీ మెట్టిపల్లి మల్లయ్య,మండలంలో ఉన్న వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటీసీలు మహిళా సంఘాల సభ్యులు,బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

పరపతి సంఘాలు అభివృద్ధి సోపానాలు

* ఘనంగా మున్నూరు కాపు సంఘం 23వ వార్షికోత్సవం

వరంగల్ సిటీ, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి): నగరంలోని కరీమాబాద్ మున్నూరు కాపు పరపతి సంఘం 23వ వార్షికోత్సవం ఆదివారం దసరా రోడ్ లోని సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశం నిర్వహించి 2022-24 సం.ల జమా ఖర్చుల వార్షిక నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బండి కుమారస్వామి మాట్లాడుతూ సభ్యుల సభ్యులందరికీ సహకారంతో మున్నూరు కాపు సంఘం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. పరపతి సంఘాల ద్వారా అభివృద్ధి చెందుతామని తెలిపారు. సంఘం ముఖ్య సలహాదారుడు వోగిలిశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపుల అభివృద్ధి కొరకు సంఘం విశేష కృషి చేస్తున్నదని తెలిపారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండి కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా బొల్లం ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల శ్యామ్, సహాయ కార్యదర్శిగా బండి మోహన్, కోశాధికారిగా బండి వీరన్న, సహాయ కోశాధికారిగా కొమ్మిని రాజేందర్, పల్లం రాజు, ఆర్గనైజర్స్ పల్లం సురేష్, వోగిలి శెట్టి సంజీవరావు, ముఖ్య సలహాదారులుగా వొగిలిశెట్టి అనిల్ కుమార్, కస్తూరి నాగరాజు, పల్లం రవి, బండి వీరన్న, గౌరవ అధ్యక్షునిగా తోట రమేష్, కార్యవర్గ సభ్యులుగా కోల చంద్రమౌళి, తోట సురేష్, గజ్జల ఉపేందర్, లక్కాకుల రాజు, బత్తిని రంజిత్, బండి రాజులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం గావించారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కాపు కుల సభ్యులు పల్లం రవి, మేడిది మధుసూదన్ మరియు సంఘ సర్వసభ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పోయకుండానే బిల్లులు డ్రా

కొత్తగూడ అక్టోబర్27 (ప్రజాజ్యోతి)మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భారీగా అక్రమాలు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భారీగా అక్రమాలు పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేసినట్టు సామాజిక తనిఖీల్లో బయటపడింది గుండం జీపీ లో ఏడువేల మొక్కల గాను 33 సామాజిక తనికి ల్లో బయటపడింది.ఓటాయి గ్రామంలో సీ సి రోడ్డు చంద్రు తండాలో మరొక సీ సి రోడ్డు పనులు చేయకుండానే డబ్బులు కాజేసిన సంఘటన మండలంలో హాట్ టాపిక్ గా మారింది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో వుండి పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేయడానికి సహకరించారు మండల కేంద్రంలో ప ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటుతున్నారు. నాటిన మొక్కలను మెయింటినెన్స్ చేయకపోవడం వలన పది శాతం మొక్కలు కూడా లేవు బిల్లులు డ్రా చేయడం తప్ప మొక్కలు మాత్రం లేవు ఎంబి రికార్డ్ పరంగా నాటిన మొక్కలను కూడా తనిఖీ చేయాలని కోరుకుంటున్నారు మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపి అవినీతికి పాల్పడ్డ వారిపై సహకరించిన అధికారులను సస్పెండ్ చేయాలని వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం కొత్తగూడ మండలంలో అభివృద్ధి పనులను మంచి నాణ్యత తోటి పనులను చేపించాలని అధికారులను మంత్రి సీతక్క హెచ్చరించినప్పటికీ మండలంలో నాణ్యత లేని పనులు అధికారుల నిర్లక్ష్యం తోటి జరుగుతున్నాయని ప్రజలు అనుకుంటున్నారు మండల కేంద్రంలో చాలా సంవత్సరాల నుండి ఉన్న అధికారులను బదిలీ చేయాలని పనులు చేయకుండా డబ్బులు డ్రా చేసిన వారిని వారికీ సహకరించిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

బీసీ మేలుకో.. రాజ్యాధికారం ఏలుకో

* బీసీ రాజ్యాధికార సమితి మరిపెడ టౌన్ అధ్యక్షుడుగా అలువాల ఉమేష్ చందర్ ఏకగ్రీవంగా ఎన్నిక

మరిపెడ,అక్టోబర్28 (ప్రజా జ్యోతి) బీసీల ఐక్యతతో రాజ్యాధికారం సాధిస్తామని దీని కోసం బీసీలు అంతా కలిసి మరో ఉద్యమానికి నాంది పలకాలని బీసీ రాజ్యాధికార సమితి మరిపెడ టౌన్ అధ్యక్షుడు అలువాల ఉమేష్ చందర్ పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో కుమ్మరి సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బీసీ రాజ్యాధికార సమితి క్షేత్ర స్థాయి నాయకత్వ కమిటీల నిర్మాణ కార్యక్రమం అలువాల ఉమేష్ అధ్యక్షతన నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి ముంజల రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.తొలుతా యువ నాయకుడు అలువాల ఉమేష్ చందర్ ను మరిపెడ మండల బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడిగాఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఉమేష్ చందర్ మాట్లాడుతూ నా బహుజన జాతులు ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా వెనుక కు నెట్టేయా బడ్డారని నా బహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని చట్ట సభలాల్లో రాజకీయ రిజర్వేషన్లు మీ మెంతో మాకు అంత వాటా. అనే నీనాదం తో ముందుకు సాగుతామని మా లాంటి బీసీ యువకులు అగ్రకులాల కింద పనిచేయడం మానేసి బీసీల రాజ్యం కోసం రాజ్యాధికారం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.విరేందర్ మాట్లాడుతూ త్వరలో గ్రామ కమిటీల నియామకం జరుగుతుందని బీసీ యువకులంతా ఉత్సాహంగా ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శామకూరి కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా చెరుకూరి హరికృష్ణ, మరిపెడ టౌన్ అధ్యక్షుడిగా అల్వాల ఉమేష్ చందర్, మండల సెక్రెటరీ నల్లబోతు ముస్తఫా యాదవ్,టౌన్ యూత్ అధ్యక్షులుగా వేమునూరు శ్రవణ్,సాయికుమార్ పటేల్,సాయి,బింగి రమేష్,తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, నలబోతు వంశీ కృష్ణ బీసీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

* ఏబీవీపీటౌన్ ప్రెసిడెంట్ సంజయ్

భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో ఏబీవీపీ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న 7800 కోట్ల ఫీజు రియంబర్మెంట్ మరియు స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు 7800కోట్లు పెండింగ్ లో ఉన్నాయనీ దీని కారణంగా వివిధ కళాశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందనీ అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్య కు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని మరోవైపు తెలంగాణ లో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదనీ కనీసం విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుందనీ అన్నారు. విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేశారు.లేని పక్షంలో విద్యార్థుల పక్షాన తప్పకుండా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సంజయ్, శ్రీకాంత్, ప్రకాష్, అజయ్,రాజ్ కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

బీసి కులగణనపై బిజెపి వైఖరిని వెల్లడించాలి

*బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

మొగుళ్లపల్లి అక్టోబర్ 28 ప్రజాజ్యోతి: బీసీ కులగణనపై దేశం లోని బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని వెల్లడించాలని బీసీ సంక్షే మ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలోనే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కులగణన చేస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ఇప్పుడు ఆ మాటను పూర్తిగా విస్మరించిందన్నారు. బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రకా రం పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తం గా బీసీ కులగణన చేపట్టాలని, లేనిపక్షంలో త్వరలో జరగబో యే మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతా మని హెచ్చరించారు. బీసీ కులగణన చేపట్టాలని, మహిళా బి ల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలనే డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో డిసెంబర్ 5,6 తేదీల్లో వేలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి ఎర్రకోటను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

రైతులపై ఉన్న మమకారంతో తుమ్మ చెట్ల తొలగింపు

మొగుళ్లపల్లి అక్టోబర్ 28 ప్రజాజ్యోతి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువు కట్టకు ఇరువైపులా తుమ్మ చెట్లు భారీగా పెరగడంతో అటువైపుగా వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. కాగా వెంటనే స్పందించిన పున్నం చందర్ రావు రైతులపై ఉన్న మమకారంతో జెసిబితో తుమ్మ చెట్లను తొలగించి కట్టకు మరమ్మత్తులు చేయించారు. మానవతా దృక్పథంతో తుమ్మ చెట్లను తొలగించి రైతులకు మేలు చేసిన ఎర్రబెల్లి పున్నం చందర్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నడిగూడెం, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):
మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కేశగాని సతీష్ డిజెల అధిక శబ్దానికి

ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10,000 ఆర్థిక సహాయాన్ని సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాలసదనం సంఘటన దాచిపెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు

భువనగిరి, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):
ఈనెల 14 న భువనగిరి బాలసదనం లో జరిగిన సంఘటనను,వారంరోజుల పాటు దాచి పెట్టిన ముగ్గురిపై చర్యలు తీసుకోవాలని సోమవారం,జిల్లా కలెక్టర్ హనుమంతు కే,జండగే కు బాలల హక్కుల కార్యకర్త కొదారి వెంకటేష్,హ్యూమన్ రైట్స్ యాదాద్రి

భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎం డి ఇంతియాజ్,సామాజిక ఉద్యమ నాయకులు పాక జహంగీర్ లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలసదనం లో జరిగిన సంఘటన డి సి పి ఓ, సిడబ్ల్యుసి,చైర్మన్,బాలసదనం సూపరింటెండెంట్ లకు అదే రోజు తెలిసినా,అట్టి విషయాన్ని బయటకు పొక్కకుండా ఉద్దేశ్య పూర్వకంగానే,వారం రోజుల పాటు దాచి పెట్టారని వారు ఆరోపించారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు,బాలల పరిరక్షణ సమితి చైర్మన్ జయశ్రీ , మరియు బాలసదనం సూపరింటెండెంట్ లలిత లను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.బాలికకు జరిగిన అన్యాయాన్ని బయటకు రాకుండా,మెడికల్ సాక్ష్యాధారాలు లేకుండా అధికారులు ప్రయత్నం చేసారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సంబంధిత అధికారులను విధులనుండి తొలగించాలని వారు కలెక్టర్ ను కోరారు.

పెరటి కోళ్ల(రాజశ్రీ)ఉచిత పంపిణీ

గరిడేపల్లి అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):
సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కెవికె నందు ఐసిఏఆర్ అటారీ, హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్డు కులాల రైతులకు పెరటి

కోళ్ళను (రాజశ్రీ) ఉచితంగా పంపిణీ చేసినట్టు కెవికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సుగంధి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద షెడ్యూల్డు కులాల రైతులకు పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చునన్నారు.భూమి లేని రైతులు ఈ పెరటి కోళ్ళను పెంచుకోవడం ద్వారా మంచి పోషకాహారం లభించడం మరియు గుడ్లు,మాంసపు ఉత్పత్తులతో సాధించడంతో పాటు ఆర్థికంగా ఎదగవచ్చన్నారు.ఉద్యానవన శాస్త్రవేత్త సి.హెచ్ నరేష్ షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళికలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు ఈ పెరటి కోళ్ళను ఉచితంగా అందజేశామని, నాటు కోళ్ల మాదిరి వీటిని పెంచుకోని అధిక గుడ్లు,మాంసం పొందవచ్చునన్నారు.అలాగే టి.మాధురి సెరికల్చర్,కోళ్ల పెంపకం ద్వారా మహిళలు,నిరుద్యోగులు ఉపాది కల్పించుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో కె వి కె సూపర్డెంట్ ఉపేందర్,కట్టెల శ్రీను, గాజులమల్కాపురం గ్రామ 25 మంది మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం అందుకున్న అవిరెండ్ల సందీప్ కుమార్

మిర్యాలగూడ, అక్టోబర్ 28,(ప్రజాజ్యోతి):
మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రకృతి ప్రేమికుడు, సామాజిక కార్యకర్త అవిరేండ్ల సందీప్ కుమార్ సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం

అందుకున్నాడు. హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాజ గాన సభ కళా వేదికలో హెూప్ స్వచ్ఛంధ సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీఆధ్వర్యంలో సామాజిక సేవ,పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నందున గుర్తించి సందీప్ కుమార్ కు 2024 సంవత్సరానికి గానుఈ పురస్కారం అందజేశారు.
ఝాన్సి లక్ష్మి భాయ్ వారసురాలు శాంతాబాయి, ప్రముఖ కవి గుర్రం జాషువా మనవరాలు ఝాన్సీ ల చేతుల మీదుగా ప్రజా హృదయం స్వచ్ఛంద సంస్థ దైద వెంకన్న సమక్షంలో సందీప్ కుమార్ ని శాలువ తో ఘనంగా సన్మానం చేసి,మెమెంటో, ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ భారతదేశంలో 560గా సంస్థానాలను జూనగడ్, హైదరాబాద్ ప్రాంతాలను విలీనం చేసిన గొప్ప స్వాతంత్ర సమయోధుడు,భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు అయినా సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరిట పురస్కారం అందుకోవటం గర్వకారణంగా ఉందన్నారు. తన బాధ్యత మరింత పెరిగిందని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూనే సామాజిక సేవ కొనసాగిస్తానన్నారు. ఈ పురస్కారం మిత్రుల సహకారంలో వల్ల వచ్చిందని వారికే అంకితం అని అన్నారు.

క్రీడా మైదానం భూమి కబ్జా చేసారంటూ... సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అల్వాల పహాడ్ గ్రామస్తులు

అధికారుల అండతో రికార్డులు తారుమారు చేశారంటూ ఆరోపణ
విచారణ జరిపి న్యాయం చేస్తానంటూ సబ్ కలెక్టర్ హామీ

మిర్యాలగూడ, అక్టోబర్ 28,(ప్రజాజ్యోతి):
అధికారుల అండతో రికార్డులు తారుమారు చేసి, క్రీడా మైదానానికి కేటాయించిన భూమి లో 15గుంటల భూమి ని కబ్జా చేసిన రైతుపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం అల్వాలపాడు గ్రామస్తులు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 271 లో గ్రామస్తులందరూ కలిసి అప్పటి సర్పంచ్ చెవుల రామయ్య ఆధ్వర్యంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.కాగా ఆ భూమికి పక్కనే ఉన్న భూమి లో గుడిపాటి నారాయణమ్మ అనే మహిళ పేరిట పట్టాభూమి ఉండగా ఈ మధ్య కాలం లో సదరు రైతు మైదానం భూమి లో 15గుంటల భూమి కూడా కబ్జా చేసినట్లు గ్రామస్తులు ఆరోపించారు.
పాత రెవెన్యూ రికార్డులలో నారాయణమ్మ పేరిట ఎకరం 10 గుంటల భూమి ఉన్నట్లు ఉండగా, 2013-14 పహాణి లలో మాత్రం ఎకరం 30 గుంటలుగా నమోదు చేశారని అన్నారు. అధికారులను మచ్చిక చేసుకుని, రికార్డులలో భూమి లెక్కలు తారుమారు చేశారని గ్రామస్తులు మూకుమ్మడిగా ఆరోపిస్తున్నారు. ప్రస్తుత రికార్డుల ప్రకారం మైదానానికి కేటాయించిన భూమి లో కూడా 15గుంటలు తనదే అంటూ కబ్జా చేశారని

గ్రామస్తులు తెలిపారు. కబ్జా చేసిన భూమిలో దుక్కిదున్ని నాట్లు వేసేందుకు ప్రయత్నించగా గ్రామస్తులంతా అడ్డుకున్నామని, ఈ సంఘటనలో సర్పంచ్ రామయ్య పై కూడా నారాయణమ్మ కేసు పెట్టి వేదిస్తున్నారని తెలిపారు.ఈ విషయంపై గతంలో త్రిపురారం తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా సర్వే కొచ్చిన అధికారులను కూడా నారాయణమ్మ, బంధువులు అడ్డుకున్నారని తెలిపారు.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి మైదానం భూమిని కబ్జా నుండి కాపాడాలని సబ్ కలెక్టర్ ను కోరారు. పూర్తిస్థాయి విచారణ జరిపి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెవుల రామయ్య, గుడిపాటి మల్లయ్య, చిన్న మట్టయ్య,రావుల



కోటయ్య,చంద్రయ్య, పెద్ద వెంకన్న, రమావత్ సైదా, ఇస్లావత్ హాథిరం, రావుల సైదమ్మ, బొలిగొర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ముద్ద చర్మ వ్యాధి (లంపి స్కిన్)తో పశువులకు ప్రమాదం

దోమలు, ఈగలు, కీటకాలతో పశువులలో వ్యాప్తి
పశువులు, గేదల చర్మంపై గడ్డలు, పుండ్లు
వైద్యం చేయించ కుంటే రైతులకు ఆర్థిక నష్టం

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):
పశువులు, గేదెలకు వచ్చే అంటూ వ్యాధులలో ముద్ద చర్మవ్యాధి (లంపి

స్కిన్) అతి ప్రమాదకరమైనది. ఇది వైరల్ గా వ్యాపించి ఒకదాని నుంచి మరొక దానికి అంటువ్యాధిగా సోకుతుంది. పశువులు, గేదెల శరీరంపై గడ్డలు, పుండ్లు ఏర్పడి తీవ్రమైన దురదను పెడుతుంది. పశువుల శరీరంపై గడ్డలు కాస్త పుండ్లుగా మారి పొక్కులు ఏర్పడతాయి. ఇది తీవ్ర ఇన్ఫెక్షన్ గా మారి పశువులు చనిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఇది వర్షాకాలంలో తొందరగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఈగలు, దోమలు, పేళ్ళు ఇతర కీటకాలు ద్వారా అంటువ్యాధిగా వ్యాప్తి చెందుతుంది. ఆకలి మందగించి కళ్ళు ముక్కు నుంచి నీరు కారుతుంది. పాల ఉత్పత్తి తగ్గుతుంది. తీవ్రమైన జ్వరం వచ్చి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. సకాలంలో వైద్యం

చేయించకుంటే పశువులు, గేదెలు మరణించే అవకాశం ఏర్పడుతుంది. రైతులు వెంటనే పశు వైద్యులతో చికిత్స చేయించుకుంటే ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని పశు వైద్యులు వివరిస్తున్నారు.

ప్రముఖ పశువైద్య గైనకాలజిస్ట్ చంద్రశేఖర్ రెడ్డి సూచనలు

ప్రముఖ పశు వైద్య నిపుణుడు సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ చంద్రశేఖర్రెడ్డి ముద్ద చర్మవ్యాధి పై పలు సూచనలు చేస్తున్నారు. ఈ వ్యాధికి నిర్దిష్టమైన చికిత్స లేకున్నా పశువుల గేదెల లక్షణాలను తెలుసుకొని వైద్యులను సంప్రదించాలన్నారు. జ్వరము తగ్గించడానికి, గాయాలు మాన్పడానికి, గడ్డలు తగ్గడానికి యాంటీబయాటిక్ ఇంజక్షన్ లు, మందులు వాడాలని సూచించారు. ఇది అంటువ్యాధి కాబట్టి వ్యాధి సోకిన పశువులను ఇతర పశువుల నుంచి వేరు చేయాలన్నారు. పశువుల పాకలో ఈగలు, దోమలు, పెళ్ళు, ఇతర కీటకాలు లేకుండా నియంత్రించాలని తెలిపారు. పశువులను శుభ్రంగా ఉంచి టీకాలు వేయించాలన్నారు. వ్యాధిని నివారించకుంటే పశువులు చనిపోయే ప్రమాదం ఉంటుందని రైతులు ఆర్థికంగా నష్టపోతారని వివరించారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత
కోదాడ పట్టణ సీఐ రాము

కోదాడ టౌన్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)
ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కోదాడ పట్టణ సిఐ రాము అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా సోమవారం కోదాడ

పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడుతూ సమాజం ప్రశాంతంగా నిద్రిస్తుంటే పోలీసులు తెల్లవారులు మేలుకొని ఉంటారని తెలిపారు. అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, అధ్యక్షులు లాజర్ వివిధ పార్టీల నాయకులు షేక్ నయీమ్, పంది తిరపయ్య,షరీఫ్, నజీర్,కర్ల సుందర్ బాబు, అలిమ్, రాహుల్,వేణు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ కమిటీలు ఎన్నుకోవాలి: సట్టు

రాజాపేట,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం రాజాపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు నిజమైన నిరుపేదలకు దక్కాలంటే గ్రామసభల ద్వారానే కమిటీల ఎన్నిక ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

కోదాడ టౌన్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):
కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో 1981...84 బ్యాచ్ బికాం చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాదులో సోమవారం

ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు.నాలుగు దశాబ్దాల అనంతరం జరుపుకున్నఈ సమ్మేళనంలో అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ యోగక్షేమాలను తెలుసుకున్నారు.అప్పుడు ఆంగ్లం బోధించిన మేరీ కుట్టి మేడం ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు సూర్య ప్రకాష్ బి ఎస్ ఆర్ వేణుగోపాల శర్మ చింతలపాటి. సైదిరెడ్డి రాజేంద్రప్రసాద్ .పద్మ జయశ్రీ అశోక్ మధు రమేష్ పరాంకుశం వెంకటేశ్వరరావు తోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాడే వారికి అవకాశం ఇవ్వండి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

హుజూర్ నగర్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)
విద్యారంగ సమస్యలపై అవగాహన ఉండి నీతి, నిజాయితీ, నిబద్ధతతో ఉపాధ్యాయుల పక్షాన నిరంతరం పోరాడే తనకు మరొకసారి అవకాశం

కల్పించి గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ప్రభుత్వం ఐదు డిఏలు ఇస్తామని చెప్పి ఒక డిఏ ఇవ్వడంపై ఎమ్మెల్సీ అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, క్యాంపు ఉన్నత పాఠశాల మరియు మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు చేసుకుని తనను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి జిల్లా కార్యదర్శి దామోదర్ మండల బాధ్యులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, లక్ష్మీకాంత్, ప్రభాకర్ రెడ్డి, చిక్కుళ్ళ గోవింద్, శ్రీనివాస్ రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

బెటాలియన్ కానిస్టేబుళ్ల పనిభారాన్ని పెంచే జీవోను రద్దుచేయాలి

నార్కట్ పల్లి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో బెటాలియన్ కానిస్టేబుల్స్ పని భారాన్ని పెంచుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బెటాలియన్ కానిస్టేబుల్స్ పై తీసుకువచ్చిన కొత్త జీవో డ్యూటీకి పోయి ఇంటికి తిరిగి వచ్చేసరికి తన పిల్లల గుర్తుపట్టే పరిస్థితి లేదని తక్షణమే కొత్త జీవోను రద్దుచేసి, సస్పెండ్ చేసిన కానిస్టేబులను వీధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి తొండలవాయి గ్రామ శాఖ పదవ మాసభ జరిగింది. నూతన కార్యదర్శులుగా శంకర్ సహాయ కార్యదర్శిగా లెనిన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

బీసీల కోసం మరో ఉద్యమం చేస్తా: ఆర్ కృష్ణయ్య

కొండమల్లేపల్లి,అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:
బీసీల కోసం మరో ఉద్యమం తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం దేవరకొండ లో నిర్వహించే బీసీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వస్తున్న ఆయనను కొండమల్లేపల్లి మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో అన్ని కులాల నాయకులు,

కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఎస్వీ కాంప్లెక్స్ లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు న్యాయం జరిగేలా మరో ఉద్యమం చేపట్టాలని, దానికి అందరి సహకారం కావాలని అన్నారు .నాటి నుండి నేటి వరకు అణగారిన బీసీ వర్గాల కోసం నిర్వరామ కృషి చేస్తున్నానన్నారు .బీసీల పిల్లలను ఉన్నతంగా చదివించి, ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సూచించారు. రాజకీయంగా అగ్రవర్ణాలకు అతీతంగా మేమేం తక్కువ కాదంటూ నిలదొక్కుకోవాలని అన్నారు. పార్టీలకతీతంగా కలుపుకొని పోవాలని బీసీల ఎదుగుదలకు బీసీలే తోడ్పడాలని ఆయన అన్నారు.బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘం నాయకులు మాట్లాడారు . బీసీల ఉద్యమం నేడే మొదలైందని అందరం ఏకతాటిపై నడుస్తూ దీనిని ఉధృతం చేస్తామని అన్నారు.

ఘనంగా ఎన్నారై ఏషా, మేధా జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):
పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఎన్నారై కిడాంబీ మాధవ కృష్ణ, సౌజన్య దంపతుల కుమార్తెలు ఏషా, మేదా పుట్టినరోజు సందర్భంగా 25 కుర్చీలు ఆశ్రమం నిర్వాహకులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుజూర్నగర్

శాఖ వారి వికాస తరంగిణి ఈ టి నెంబర్ 024, కొత్త కళావతి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చిరునక్షత్రం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మానసిక వికలాంగులకు దుప్పట్లు, అల్పాహారం కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి పాండు విజయలక్ష్మి భారతమ్మ మాధవి, పద్మావతి, స్వామి, ఇందిరా, పద్మ, శారద, ఉమా, అరుణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా బెల్టు షాపులు

పట్టించుకోని అధికారులు

రాజంపేట, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలు విస్తృతంగా జరుగుతున్నాయి. అయితే, ఈ ఘటనకు సంబంధించి అధికారులు పట్టించుకోటం లేదు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.స్థానికులు తెలిపిన దాని ప్రకారం, బెల్టు షాపుల నిర్వాహకులు ఇండ్ల మధ్యలో మద్యాన్ని విక్రయించడం వల్ల, మ ద్యం సేవించిన వ్యక్తులు దారిలో వస్తున్న యువతులు మరియు మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా మద్యం విక్రయించడం వల్ల మద్యం అలవాటు పడినవారు కుటుంబ కలహాలతో విచక్షణ కోల్పోయి ప్రాణాలు తీస్తున్న ఉదంతాలు కూడా చోటు చేసుకుంటున్నాయి.

కొన్ని బెల్టు షాపులపై స్థానిక పోలీసుల మరియు ఎక్సైజ్ అధికారుల చర్యలు తీసుకోబడినప్పటికీ, నిర్వాహకుల ప్రవర్తనలో మార్పు రావడం లేదు. వారు అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ దందా కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో, సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయడం మరియు అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని, అలాగే బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలని స్థానిక ప్రజలు, మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మహిళలు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

* జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అరుణ

ఎల్లారెడ్డి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) మహిళ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అరుణ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మండలంలోని ప్రతి గ్రామాలలో బూత్ వార్డు, మండల కమిటీలు నిర్వహిస్తామన్నారు. రానున్న ఎన్నికల కోసం ప్రతి మహిళా కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు గుర్తు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారాని గుర్తు చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అరుణ, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వాసవి గౌడ్ కు ఎల్లారెడ్డి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డి శాలులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి,వివిధ గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అనీమియా వ్యాధిగ్రస్తురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

* ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా కుప్రియాల్ గ్రామానికి చెందిన పోచవ్వ (70) వృద్ధురాలు అనీమియా వ్యాధితో బాధపడుతుండడంతో వారి కుటుంబ సభ్యులు ఓ పాజిటివ్ రక్తం కావాలని సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త రాకేష్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకా లంలో రక్తాన్ని కేబీసీ రక్త నిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎ ర్రం చంద్రశేఖర్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు జీవన్ వెంకటేష్ లు పాల్గొన్నారు.

కలెక్టరేట్ డోర్‌కు వినతిపత్రం ప్రజావాణిలో వినూత్న నిరసన తెలిపిన సిపిఎం నాయకులు

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) ప్రజావాణి సందర్భంగా సోమవారం సీపీఎం నాయకులు కలెక్టరేట్ డోర్ కు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. తాము ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్తే మెట్ల నుంచి కిందకు దింపేసి తమను కలెక్టర్ అవమానించారని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడానికి వెళ్తే తమను అవమానించారని తెలిపారు. కలెక్టరేట్ పోలీసు సిబ్బంది వచ్చి.. కలెక్టర్ రమ్మంటున్నారని సీపీఎం నాయకులకు సర్దిచెప్పినా అందరి ముందు తమను అవమానించారని, తాము రాలేమని చెప్పడంతో సిబ్బంది వెళ్లిపోయారు. అనంతరం గేటుకు వినతి పత్రం కట్టి నిరసన తెలిపారు.

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

ఎల్లారెడ్డి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) దళారి వ్యవస్థను పూర్తిగా రూపుమాపడం కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని సోమార్ పేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, సొసైటీ డైరెక్టర్లతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించి పూర్తిగా నష్టపోతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని తెలిపారు. కల్లాల వద్దకే వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం ఏ రకం ధాన్యం రూ.2320, బి రకం ధాన్యానికి 2300ల ధర అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగులో 608 అర్జీలు...

* ప్రజావాణి లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి, పరిష్కరించాలని, ఆయా శాఖలకు ఆదేశాలు
* కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) ప్రజావాణి లో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారులు వారి సమస్యలపై రుణమాఫీ, భూ సమస్యలు, తదితర సమస్యలపై సోమవారం (64) అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవిన్యూ 27, వ్యవసాయ శాఖ 9, పౌరసరఫరాలు 1, విద్యాశాఖ 1, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ 3, జిల్లా పంచాయతీ 10, రోడ్లు భవనాలు 1, విద్యుత్ శాఖ 1, మున్సిపల్ 7, జిల్లా గ్రామీణాభివృద్ధి 1, సర్వే ల్యాండ్ రికార్డు 2, జిల్లా సంక్షేమ అధికారి 1 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉన్న వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, వాటికి సమాధానాలు ఆయా అర్జీదారునికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. గత వారం వరకు 18,360 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి 17,752 అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించారని, 608 పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ'పై విచారణ జరుగుతోంది: డీఎంహెచ్వో

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి) లింగ నిర్ధారణ పరీక్షల విచారణ కొనసాగుతుందని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ నెల 25న రెండు స్కానింగ్ మిషన్లను సీజ్ చేసిన విషయంలో నడిపి సిద్ధిరాములు, అతడి దగ్గర పనిచేసే పృథ్వీలకు నోటీసులు జారీ చేశామన్నారు. సీజ్ చేసిన ఒక మిషన్ సిద్ధిరాములు కొడుకు డాక్టర్ ప్రవీణ్ పేరిట రిజిస్ట్రేషన్ అయి ఉందని, మరొక మిషన్ ఎవరి పేరున ఉందో విచారణ చేస్తున్నామని తెలిపారు. లైసెన్స్ ఉన్నవారు మాత్రమే ఈ మిషన్లను ఉపయోగించాల్సి ఉందని పేర్కొన్నారు. రాజంపేటలో లింగ నిర్ధారణ ఘటనపై విచారణ జరుగుతోందని తెలిపారు. సిద్ధిరాములు వద్ద పనిచేసిన వాళ్లే మొబైల్ టీంగా ఏర్పడి ఇళ్లలో పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. లింగ నిర్ధారణ కట్టడి విషయంలో తమ శాఖలో ఎలాంటి లోపం లేదని, ప్రజల్లో అవగాహన వస్తే తప్పా దీనిని కట్టడి చేయలేమని తెలిపారు. డాక్టర్ సిద్ధిరాములుపై నమోదైన కేసులో పెద్దఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ప్రశ్నకు బదులిస్తూ.. తాను ఆ సమయంలో లేనని తెలిపారు. గతంలో కేసులు నమోదు చేసి సమన్వీత ఆస్పత్రిని సీజ్ చేస్తే చట్టంలో ఉన్న లొసుగుల ద్వారా హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుని రిలీజ్ చేసుకున్నారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ సుమిత్ర నాయక్, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

– మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

ఎల్లారెడ్డి అక్టోబర్ -28(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణంలో నిర్మాణంలో ఉంది పెండింగ్ లో ఉన్న స్మశాన వాటిక పనులను త్వరితంగా పూర్తి చేయాలని పద్మ శ్రీకాంత్ ఆదేశించారు.సోమవారం స్థానిక మాజీ వైస్ ఎంపీపీ నును గొండ శ్రీనివాస్, గాదె తిరుపతి, పోచయ్య, కౌన్సిలర్ నీలకంఠం, ఏ ఈ వినోద్ తో కలిసి స్మశాన వాటిక పనులను పరిశీలించారు. ఎల్లారెడ్డి పట్టణంలో 1406 సర్వే నంబర్ లో 2 ఎకరాల స్థలంలో 2 కోట్ల వ్యయంతో స్మశాన వాటిక పనులు స్థానిక మున్సిపల్ వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఎల్లారెడ్డి పట్టణంలో స్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని కులసంఘలకు ప్రత్యేక స్థలాలు ఉండగా...మిగితా వారికి స్థలాలు లేక పోవడంతో చెరువుల వద్ద శిఖం భూముల వద్ద దహన సంస్కారాలు చెయ్యడుతున్నారు. ప్రస్తుతం పట్టణ ప్రజల సౌకర్యాలకు అను గుణంగా పనులు కొనసాగుతున్నాయి. స్మశాన వాటికలో రెండు షెడ్డులు, దహన సంస్కారాలు వీక్షించడానికి గ్యాలరీ, దింపుడు కళ్ళెం కు ప్రత్యేక షెడ్డు, స్నానపు గదుల నిర్మాణం జరుగుతున్నాయి. గత కొంత కాలంగా పనులు నిలిచి పోవడంతో,.చైర్మన్ అధ్వర్యంలో బృందం పరిశీలించింది. స్మశాన వాటిక కు వెళ్ళే దారి ఇంక నిర్మాణం నోచుకోలేదు, గ్రీనరీ , ఇతర పనులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ పనులన్నింటినీ యుద్ధప్రాతిదికన పూర్తి చేయాలని ఏ ఈ వినోద్ ను చైర్మన్ ఆదేశించారు. పనులు పూర్తి అయిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా ప్రారంభం చేయిస్తామని చైర్మన్ తెలిపారు. అయన వెంట కౌన్సిలర్ నీలకంఠం, మాజీ వైస్ ఎంపిపి నునుగొండ శ్రీనివాస్, గాదె తిరుపతి, పోచయ్య, మున్సిపల్ సిబ్బంది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో అవగాహన వస్తే తప్ప లింగ నిర్ధారణ పరీక్షల కట్టడి చేయలేం

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ...

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణలపై విచారణ కొనసాగుతున్నదని, ఈ నెల 25 న అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల సీజ్ చేసిన వాటిపై కోర్టులో కేసు నమోదు చేయడం జరుతున్నదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో అవగాహన వస్తే తప్ప నిర్ధారణ పరీక్షల కట్టడి చేయలేమని అభిప్రాయపడ్డారు. శాఖాపరమైన చర్యలు చేపట్టడంలో ఎలాంటి లోపం లేదని అన్నారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల సీజ్ కు సంబంధించిన విషయాలను మీడియాకు తెలియజేసారు. ఇట్టి సంఘటనపై కోర్టు లో ఫైల్ సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. దోషులకు పిసి & పి ఎన్ డి టి, చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పిసి & పి ఎన్ డి టి కార్యక్రమం అధికారిణి డాక్టర్ సుమిత్ర నాయర్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ప్రభుదయా కిరణ్ , పట్టణ సీఐ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంబించిన సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నవిపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలోని నాళేశ్వర్,నిజాంపూర్,బినోల,లింగాపూర్,జన్నపల్లి,మోకన్ పల్లి,నాడాపూర్,దర్మరం,ఆనంతగిరి,గ్రామాల్లో ఈ రోజు వరి దాన్యం కోనుగోలు కేంద్రాలను సంఘ ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు ప్రారంబించడం జరిగింది.ఈ సందర్బంగా సంఘ ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు మాట్లాడుతు రైతులు తాము పండించిన దాన్యాన్ని మంచిగా ఆరబేట్టుకోని,తప్ప,తాలు లేకుండా కోనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,ఆలా తీసుకువచ్చిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలు కు ఏ గ్రేడ్ కు 2320 రూపాయలు,కామన్ గ్రేడ్ కు 2300 రూపాయలను ఆందించడం జరుగుతుందన్నారు,ఎదైతే తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ గా 500 రూపాయలు చెల్లిస్తా అంటుందో,ఆట్టి బోనస్ ను క్వింటాళ్ల డబ్బులతో కలిపి చెల్లించాలి,ఆలాగే ప్రభుత్వం ప్రకటించిన 33 రకాల సన్నరకం వడ్లకు ఏలాంటి గింజ యొక్క పొడవు,ఇతర ప్రమాణాలుకో,శరషతులు లేకుండా బోనస్ పరిగణలోకి తీసుకోవాలి. ఇప్పటికే కోనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంబించడంతో వాతావరణ పరిస్థితులు ఆనుకులించకపోవడంతో అక్కడక్కడ రైతులు దళరులకు తక్కవ రేటు ఆమ్ముకోని నష్ట పోవడం జరిగింది,కనుక ఏవరైతే రైతులు కోనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన దాన్యానికి త్వరత్వరగా రైస్మిల్ కు పంపి తోందరగా బిల్లులు చేల్లించాలాని,ఆలాగే ఎదైతే రుణమాపి కాని రైతులు ఉన్నారో వారందరికి వేంటనే రుణమాపి ఆయ్యేలా చూడాలని బోదన్ ఏమ్మేల్యే సుదర్శన్ రెడ్డి గారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు, ఉపాద్యా క్షులు ఖాజా ఆశమెద్దిన్,మండల తహసిల్దార్ వేంకట రమ ణ, మార్కేట్ కమిటి వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్, డైరేక్ట ర్లు వి జయ్,ఆంజాగౌడ్,గంగాధర్,బాలు చందర్,రమణారావు,నవిన్,గంగాదర్,రైతులు ప్రవిణ్, శ్యామ్, రమేష్, నవిన్, సాయిలు,బాల్ రాజు,సంజివ్ రావు,పోశేట్టి,వ్యవసాయ ఆదికారి వసంత్ గ్రమాస్థులు పాల్గొన్నారు

రోడ్లపై ధాన్యం ఆరబోస్తుండటంతో ప్రమాదాల పర్వం

రాజంపేట, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో రైతులు తమ పంటలను రోడ్లపై ఆరబోయడం వల్ల రాకపోకలకు అంతరాయమేకాకుండా, ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి. ప్రధానంగా వరి, జొన్న, మొక్కజొన్న పంటలను ఉదయాన్నే రోడ్లపై ఆరబోసి, సాయంత్రం కుప్పలుగా ఉంచడంతో రాత్రి సమయంలో వాహనదారులు వాటిని గమనించకుండా ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టేందుకు అధికారిక అనుమతులు లేకపోయినప్పటికీ, మానవతా దృక్పథంతో అధికారులు సడలింపు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనివల్ల ప్రమాదాల సంఖ్య పెరిగితే, సంబంధిత ఫిర్యాదుల ఆధారంగా కేసులు నమోదు చేస్తామని రాజంపేట ఎస్సై పుష్ప రాజ్, హెచ్చరించారు.

అనుమతులు లేకుండా టపాసుల విక్రయిస్తే కఠిన చర్యలు

రాజంపేట, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో అధికార అనుమతులు లేకుండా ఎక్కడైనా టపాసుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. టపాసుల విక్రయానికి ప్రతి ఒక్కరూ సబ్ డివిజన్ అధికారి డిఎస్పి గారి అనుమతులు తీసుకోవాలి. అనుమతులు పొందిన వారు మాత్రమే టపాసులు విక్రయించవచ్చు. ఎస్సై పుష్ప రాజ్. పేర్కొన్నారు అనుమతులున్న విక్రయ కేంద్రాలు ఇళ్లకు దూరంగా ఉండి, నీరు, ఇసుక, మరియు ఆంటీ ఫైర్ ఎక్విప్మెంట్ వంటి రక్షణ పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి కూడా అనుమతి తప్పనిసరి. చిన్నపిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేకుండా టపాసుల విక్రయంపై సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

టి,పి,యు,యస్ ఆధ్వర్యంలో తాసిల్దార్కు వినతి అందజేసిన జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 28 తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి పి యు యస్)ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో భాగంగా పెండింగ్ డిఎ, లు,పి.ఆర్.సి బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ కామారెడ్డి మండల తహసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు , ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి, తగ్లేపల్లి భాస్కర్, దత్తా చారి, రాజు తదిరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 65 ఫిర్యాదులు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, అక్టోబర్ 28 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మత్తులో జోగుతున్న యువతరం

* విరివిగా గంజాయి సిగరెట్లు మద్యం లకు బానిసలు
* తల్లిదండ్రుల అదుపులో లేకపోవడం
* 14 సంవత్సరాల బాలురు కాలేజీ టీనేజీ వయసులే అలవాట్లకు దాసోహం
* చేయి దాటి పోతున్న కిషోర్ యువత
* కఠిన చర్యలు లేకపోతే యువత భవిష్యత్ నిర్వీర్యం

రామాయంపేట ప్రజా జ్యోతిఅక్టోబర్ 28 సృష్టిలో అతిబలిష్టమై కార్యనిర్వహణలో సాధించే విజయాలకు శక్తిసామర్థ్యాలకు శరీర వ్యవస్థలు అతి ముఖ్యమైన పాత్ర ముందుకు వెళ్లడానికి ఏదైనా సాధించడానికి జీవ వ్యవస్థలోని బాల కిషోర్ యవ్వన మాధ్యమ వృద్ధ లలో యవ్వన వ్యవస్థ ప్రముఖ పాత్ర వహిస్తుంది జంతువులలోనైనా మానవులోనైనా నది నాదములు ఉదృత శక్తి యవ్వన దశకి సంకేతం ఒక అలెగ్జాండర్ ఆది శంకర చత్రపతి శివాజీ అభిమన్యుడు చరిత్రలో సాధించిన విజయాలకు చూపించిన పరక్రమాలకు శరీరంలో శక్తి సామర్థ్యాలు ఉదృతంగా ప్రవహించే యవ్వన దశే కారణం సాధించాలంటే శోదించాలంటే ఉన్నత శిఖరాలు ఎక్కాలన్న అదో పాతాళానికి మార్గాలు వెళ్లాలన్న మార్పులకు కారణం యవ్వన దశ అని మనందరికీ అవగతం ఒక భగత్ సింగ్ సుఖదేవ్ రాజుగురులతోపాటు అనేకమంది వీరగేసరులు విప్లవకారులు మేధావులు శాస్త్రజ్ఞులు తమ మార్పుకు తమ శరీర మానసిక యవ్వన దశలతోని ఎన్నో ఘనకార్యాలు చరిత్ర ఘట్టాలను సృష్టించారు ఈనాడు ప్రపంచంలో జపాన్ రష్యా లాంటి దేశాలు యవ్వన పౌరులు అతి తక్కువ సంఖ్యలో ఉండడంతో ఆదేశాల పరిస్థితి ఎలా ఉందో నూతన అవతరణ కోసం పాకులాటపడడం ఇతర దేశాలపై ఆధారపడడం తెలుస్తూనే ఉంది భారతదేశం ప్రస్తుతం 60 శాతం పైగా యువశక్తి ఉండి ప్రపంచ దృష్టి సాధిస్తుంటే ఇప్పుడు జరుగుతున్న తెలంగాణ ప్రాంతంలోని మాత్రం యువత అనేక నిర్వీర్యమైన దశలో ఊగిసలాడుతున్నదని సర్వేలు తెలుపుతున్నాయి దేశవ్యాప్త గణాంకాల్లో కాకుండా ప్రపంచ గణాంకాలు కూడా మద్యము మాంసము మారకద్రవ్యాలను ఒక యువత మాత్రమే ఆకర్షణంగా వాడుతున్న సమాచారం కనిపిస్తూనే ఉంది రామాయంపేట పట్టణ పరిధిలో మండలంలో కూడా అత్యధిక యువత కొన్నివేల సిగరెట్లు వాడడం శోచనీయం గంజాయి కూడా రహస్యంగా యువతరానికి విద్యార్థులకు కూడా అందుబాటులో లభిస్తుండడం ఇది ఒక పట్టణ సమస్య కాకుండా తెలంగాణలోని అతి ముఖ్యమైన పట్టణాల్లో కూడా విస్తరించిందన్న సత్యం నిజం ఐస్ క్రీమ్లలో చాక్లెట్ రూపంలో సిగరెట్ల రూపంలో గంజాయి లాంటి మత్తుపదార్థాలు విచ్చలవిడిగా వాడుతుండడం భవిష్యత్తులో యువతరం ఎక్కడ కూడా సామాజిక పూర్తికాని చైతన్యం కానీ అనుకూలంగా మారే అవకాశాలు గగన పుష్పం గా మారిపోతున్నాయి అధికారులు కఠినంగా చర్యలు తీసుకుంటున్న విచ్చలవిడి మత్తు పదార్థాల సరఫరా కొనసాగుతోంది పోలీస్ శాఖ కూడా కాలేజీల్లో విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సులు కల్పిస్తున్న యువతలో మార్పులు రాకపోవడం విచారకరం సైకాలజికల్ గా ప్రతి ఒక్కరిని స్వస్థత చేయడం అత్యవసరమైన పరిస్థితి ఏర్పడే పరిస్థితులు ఏర్పడబోతున్నాయని మానసిక శాస్త్రవేత్తలు యాంటీ డ్రగ్స్ పరిశోధకులు అంటున్నారు దీనికి మరొక కారణం తల్లిదండ్రుల అదుపులో యువత ఎంతవరకు పనిచేస్తున్నది అనేది మీమాంసమైన ప్రశ్న తన సంతానం ఏం చేస్తున్నది వినిపిస్తున్న కనిపిస్తున్న విపరీత ధోరణులను ఏమాత్రం కూడా పట్టించుకోకుండా ఎవరి పని వారు ఇలా చేసుకుంటూ పోతే భవిష్యత్తుకు మిగిలేది బలహీనమైన మానసిక దౌర్బల్యమైన యువతని నిలుస్తుందని పరిశోధకులు మొత్తుకుంటున్నారు ప్రతి హోటలలో 14 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు యువత పదుల సంఖ్యలో సిగరెట్లను తాగడం సర్వసాధారణమైపోయింది వీటిపై ప్రభుత్వంలో ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా ఇక్కడైతే సిగిరెట్లు సేవిస్తున్నారో వయసు నిమిత్తం పట్టి దాడులు చేసి వారికి అవగాహన కలిగించకపోతే ముందు ముందు పట్టణాలలో పొగ కాలుష్యం పెరిగే అంత వాడకం జరుగుతున్నది ఈ విషయంపై ఒక పోలీస్ శాఖ నే కాకుండా సైక్రియాటిక్ వైద్య ఆధ్యాత్మిక అవగాహనలు కావాలి లేకుంటే బలహీనమైన దౌర్భాగ్య స్థితిలో ఉన్న యువతను మనం కనులారా చూడవలసి వస్తుంది అని పరిశోధకులు అంటున్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

* ఎమ్మెల్సీ యాదవరెడ్డి

జగదేవపూర్, అక్టోబర్28(ప్రజాజ్యోతి) రైతులు పండించిన దానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో సోమవారం మండలం లోని తిగుల్, మునిగడప గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించే ధాన్యం దళారుల పాలు కాకుండా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళాతులు అమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు పొందాలని కోరారు. రైతులకు అనుకూలంగా అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన దాన్యంలో తాలు లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఏపిఎం కిరణ్, పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, ఏఎంసి డైరెక్టర్ హరినాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు మల్లేశం, మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, కిరణ్, హరి, సిసి బాబు వివోఏలు రేణుక, కల్పన, రజిత, పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ సేవాదల్ సోషల్ మీడియా ఇంచార్జ్ నియామకం

సిద్దిపేట ప్రజాజ్యోతి : సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సోషల్ మీడియా ఇన్చార్జిగా చేర్యాల మండలం తాడూరు గ్రామానికి చెందిన బొడిగె మహేష్ గౌడ్ ని యమిస్తూ సేవాదళ్ జాతీయ కన్వీనర్ ప్రవీణ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బొడిగె మహే ష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాలను సోషల్మీడియా ద్వారా ప్రజలకు వివరి స్తానని ఆయన తెలిపారు.

పటేల్ గార్డెన్‌లో ఘనంగా వివాహవేడుకలు

* వివాహ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు

జహీరాబాద్, అక్టోబర్ 28(ప్రజా జ్యోతిన్యూస్) సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణ పరిపాల సంఘ పరిధిలో గల ఇమ్రాన్ ఖాన్ చెల్లెలు ఆదివారం రాత్రి పటేల్ గార్డెన్ లో కుటుంబ సభ్యుల మధ్య భాజా భజంతరులతో ఘనంగా వివాహ వేడుకలు నిర్వహించారు. వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు అందరూ కలిసి వధూవరులను పూలమాలలు వేసి అలైబలై కార్యక్రమం నిర్వహించి వధూవరులను ఆశీర్వదించారు .ఈ వివాహ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఏండి.మోసిన్ ఖాన్, ఎండి సాజిద్ ఖాన్, ఎండి. ఖలీదిఖాన్, ఎండి. వసీంఖాన్, ఎండి. అస్లాం ఖాన్, ఎండి. నసీబ్ ఖాన్, ఏండి. అబ్దుల్ ఖాన్, ఎండి. ఇమ్రాన్ ఖాన్, ఎండి. అయుబ్ అలీ, ఎండి.అయూబ్ ఖాన్, కుటుంబ సభ్యులు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సంగారెడ్డి జిల్లా. ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్ అహమ్మద్, విలేఖరి రాజు స్వామి, జ్యోతి న్యూస్ విలేఖరి సంజీవ్ కుమార్ గజ్జే, సూర్య దిశ విలేఖరి మహా రుద్రయ్య స్వామి, మహమ్మద్ హబీబ్, మహమ్మద్ అహమ్మద్, మహమ్మద్ ఇర్ఫాన్, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకి ప్రాధాన్యం

* 86 దరఖాస్తుల స్వీకరణ
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) మెదక్ గ్రీవెన్స్ లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.ధరణి సమస్యలు-30, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు-14, పింఛన్లు-02, ఎంప్లాయ్మెంట్-01, రుణమాఫీ-03ఇతర సమస్యలు 36 మొత్తం-86 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

* రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న రైతులు
* రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి
* దౌల్తాబాద్ మండలబిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు నర్ర రాజేందర్

రాయపోల్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి: రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ. ఆడబిడ్డలకు రూ.2500 పంపిణీ, పింఛన్ల పెంపు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళన పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని వృధా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కనీసం రబీ సీజన్లోనైనా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందన్నారు. దేవతలపై ప్రతిజ్ఞలు చేస్తూ ఆరు నెలల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నీ ఎక్కడ పోయాయని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో వృద్ధులకు మహిళలకు వెంటనే ప్రభుత్వం పెన్షన్ వృద్ధులకు రూ.4 వేలు, మహిళలకు రూ.2500, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు. రైతు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలోని రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సమయంలో పేదలకు చేసిందేమిలేదని. ఉన్న పథకాలు ఇవ్వాల్సింది పోయి ఇవ్వకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన పేర్కొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 28; రైతులు ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో లోనే వడ్లు విక్రయించాలని,దళారుల నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి అన్నారు,శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ,,,,, సన్న రకం వడ్లతో పాటు,దొడ్డు రకం వడ్లకు 500రూపాయల బోనస్ ఇవ్వాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరు హరి కృష్ణ,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్,మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్,మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి,మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత మంగళంపల్లి జనార్ధన్ మృతి సీపీఐకి తీరని లోటు

సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్

చేర్యాల ప్రజాజ్యోతి : తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు, జనగామ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంగళంపల్లి జనార్ధన్ (70) గుండెపోటుతో ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. వారి మృతి పట్ల సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని జనార్దన్ నివాసంలో మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐలో చిన్నతనంలోనే చేరి నీతి నిజాయితీ గల నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడిగా పీడిత ప్రజల పక్షాన ఎర్ర జెండా పోరాటాలు నిర్వహించారు. జనగామ జిల్లా, నియోజకవర్గానికి అనేక సేవలందించిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ జనార్దన్ అని ఆయన సేవలను కొనియాడారు. వారి మృతి కార్మిక ఉద్యమాలకు తీరనిలోటని, తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కొమురవేల్లి, ధూల్మిట్ట మండల కార్యదర్శులు కుడిక్యాల బాల్ మోహన్, వలబోజు నర్సింహచారి, సురేందర్, రాజు, మల్లేశం, రాజిరెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగునీటితో ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుంది

నారాయణఖేడ్, అక్టోబర్ 28 ప్రజా జ్యోతి: సాగునీటితో ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని, రైతు యొక్క సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహన్నారు. సోమవారం మనుర్ మండల పరిధిలోని బొరంచ గ్రామంలో ఎత్తిపోతల పథకం రూ.430.50 లక్షలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వెనుకబడి ప్రాంతం కావడంతో ఇక్కడ ప్రాంతానికి సాగునీటితో రైతులు పంటలు పండించుకుంటారు అన్నారు. రేగోడు మనూరు మండలంలో ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. ఆరు మాసాల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మంజీరా నదిపై సమీపంలో నిర్మించిన బోరంచ ఎత్తిపోతల పథకం ఫీల్డ్ కమిటీ ప్రారంభించడం సంతోషం విషయం అన్నారు. ఈ ప్రాంతానికి 2900 ఎకరాలు సాగునీరు అందుతుందన్నారు. 250 లక్షలతో నిర్ణయించిన ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా రేగోడ్ మండలంలోని చౌటూపల్లి మారుపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో చెరువులను నిండడం ద్వారా సుమారు 500 ఎకరాలు నీరు అందిస్తుంది అన్నారు . అనంతరం పంప్ హౌస్ను పరిశీలించారు. రెండు ఫీల్డ్ మెయిన్ గ్రావియుల ద్వారా 3400 ఎకరాలకు సాగునీరు అందించి ప్రాంతం సత్యశాలమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు పట్లోళ్ల లోకేష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు నారాయణఖే నియోజకవర్గ వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బోరంచ గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అండర్ -19 క్రీడాలలో దిగ్వాల్ మహాత్మా జ్యోతిభా పూలె విద్యార్థుల ప్రతిభ

జహీరాబాద్, అక్టోబర్ 28(ప్రజా జ్యోతిన్యూస్) మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంరక్షణ సొసైటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 23, 24, 25 తేదీలలో సిద్దిపేట జిల్లా కొండపాకలో నిర్వహించి నటువంటి క్రీడా సమాఖ్యలో భాగంగా, జిల్లా స్థాయి అండర్ - 17 విభాగంలో ఝరాసంఘం బాలుర పాఠశాల (దిగ్వాల్) కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి అనేక బహుమతులు గెలుచుకోవడం జరిగింది. సొసైటీ చే నిర్ధారించబడినటువంటి ఛాంపియన్ షిప్ లో ఝరాసంఘం (దిగ్వాల్) పాఠశాల జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. విజేతలందరిని పాఠశాల ప్రధానోపాధ్యా యులు, సహప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందమంతా అభినందించడం జరిగింది. పాఠశాల సహా ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక అభివృద్ధికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయని విద్యార్థులలోని క్రీడా స్ఫూర్తిని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాధించినటువంటి విజయం చాలా హర్షించదగ్గదని, విద్యార్థుల శ్రమ చాలా గొప్పదని కొనియాడారు. విద్యార్థులకు వెన్నంటే ఉంటూ, సరైన శిక్షణ ఇస్తూ విద్యార్థుల విజయంలో కీలకపాత్ర పోషించి నటువంటి ఏ టి పి రమేష్, పి ఈ టి ఈరయ్య లను ప్రత్యేకంగా అభినందించారు.

ఉద్యోగ జీవితంలో మంచిగా రాణించి ప్రజల మన్ననలు పొందాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు

మెదక్ (ప్రజాజ్యోతి)మెదక్ జిల్లా ఆలిండియా సర్వీసెస్ అధికారులు ఉద్యోగ జీవితంలో మంచిగా రాణించి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో. జిల్లాలో.26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందంతో 08 రోజుల పర్యటన ముగింపు సమావేశంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు క్షేత్రస్థాయిలో నేర్చుకున్న .అంశాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలిండియా సర్వీసెస్ అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తగు సూచనలు చేస్తూ ఉద్యోగి జీవితంలో చదువు ఒక భాగం, క్షేత్రస్థాయి అనుభవాలు ఉత్తమ పాలనను అందిస్తాయని, క్షేత్రస్థాయిలో మీరు నేర్చుకున్న ప్రతి అంశాన్ని సరికొత్త అనుభూతినిస్తాయని చెప్పారు.మెదక్ జిల్లాలోని మనోరాబాద్ మండలంలో కుచ్చారం, తూప్రాన్ మండలంలో మల్కాపూర్ గ్రామం, నర్సాపూర్ పరిధిలో అవెంచ గ్రామం, రామాయంపేట పరిధిలో డి ధర్మారం గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అవగాహన పెంపొందించుకోవడం గురించి జిల్లాకు రావడం జరిగిందని చెప్పారు. జిల్లా పర్యటన ముగిసిందని తెలిపారు.విద్యా, వైద్యం, తాగునీరు, సాగునీరు వ్యవసాయం, ఉద్యానవనం, పథకాల తీరు, ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, అవగాహన పెంపొందించుకోవడం చాలా సంతోషమని అన్నారు.మెదక్ జిల్లా క్షేత్రస్థాయి పర్యటన ఎంతో సంతృప్తిని సంతృప్తినిచ్చిందని ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఈఓ ఎల్లయ్య ,డిఆర్డిఓ శ్రీనివా సరావు, డిపిఓ యాదయ్య, శంకర్ సంబంధిత ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన ఉపాధ్యాయునికి ఆర్థిక సహాయం

పరిగి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):
అనంత విద్యాసాగర్, సిఆర్పి ఈ నెల 17 న క్రింద పడటం ద్వారా తన కుడిచెయ్యి భుజములో ఎముక విరిగింది. తద్వారా మండల యంఆర్సి గ్రూపులో ఉ

పాధ్యాయులకు సమాచారమివ్వడంతో అందరూ మానవతా దృక్పథంతో తమవంతు సహాయం రూపాయలు 45,000 జమచేసి సోమవారం మండల విద్యాధికారి యం.గోపాల్ సమక్షంలో అనంత విద్యాసాగర్ సిఆర్పి అందించారు. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి, యం.గోపాల్, గడిసింగాపూర్ సిజి హెచ్.యం అనంత రావు, ప్రాథమిక పాఠశాల పరిగి హెచ్.యం జయరాం, బసిరెడ్డిపల్లి హెచ్.యం.రాజశేఖర్ రెడ్డి, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్.యం గంగాధర్, మండల యం.ఆర్.సి సిబ్బంది. మోహన్, శ్రీశైలం, సిఆర్పి లు చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వికారాబాద్ మున్సిపల్ మాస్టర్ ప్లాన్ సర్వేలో మొదటి దశ పూర్తి

- సర్వే, డిటిసిపి టీమ్ మున్సిపల్ సిబ్బందిని అభినందించిన చైర్ పర్సన్ మంజుల

వికారాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 28(ప్రజా జ్యోతి): వికారాబాద్ పట్టణ మాస్టర్ ప్లాన్ సర్వేలో మొదటి దశ పూర్తి చేసిన సర్వే ఆఫ్ ఇండియా టీమ్, డిటిసిపి టీమ్, మున్సిపల్ సిబ్బందిని చైర్ పర్సన్ మంజుల రమేష్ అభినందించారు. సర్వే ఆఫ్ ఇండియా టీమ్

ఆధ్వర్యంలో గత 10 రోజులుగా డ్రోన్ కెమెరాల ద్వారా నడుస్తున్న వికారాబాద్ మున్సిపల్ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే మొదటి దశ సోమవారంతో పూర్తయిందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ సర్వే ను విజయవంతంగా పూర్తి చేసిన సర్వే ఆఫ్ ఇండియా టీమ్, డిటిసిపి టీమ్ తో పాటు మున్సిపల్ సిబ్బందిని చైర్ పర్సన్ అభినందించారు. ఇట్టి సర్వే రిపోర్ట్ ను ప్రభుత్వానికి పంపించి పూర్తి మాస్టర్ ప్లాన్ తయారు చేయాల్సి ఉంటుందని చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాకేష్, టిపిఓ వేణుగోపాల్, సర్వే ఆఫ్ ఇండియా టీమ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి): ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానయాక్ సంబంధిత అధికారులను

ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలులో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (119) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, రైతు రుణ మాఫీ, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

సంగారెడ్డి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)
మండల కేంద్రమైన రాయికోడ్ లో పలు ఫర్టిలైజర్ షాపులను సోమవారం ఏడిఏ సత్యనారాయణ, ఏవో సరిక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి షాప్ లో స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని ఆదేశించారు. ఫర్టిలైజర్ లో ఉన్న స్టాక్ ఏ కంపెనీకి సంబంధించినవి ఉన్నాయో చూశారు. షాప్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవాలని, రోజువారిగా రైతుల విక్రయించే మందుల స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలిపారు.

పోలీసు విధులపై అవగాహన కలిగి ఉండాలి

- పోలీసు విధులపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు
- ఓపెన్ హౌస్‌లో విద్యార్థులకు వివరించిన ఎస్ఐ సంతోష్ కుమార్

పరిగి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):
విద్యార్థులు పోలీసు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. పోలీసు అమర వీరుల దినోత్సవం వారోత్సవాలలో

భాగంగా సోమవారం పరిగి పోలీస్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పరిగి నంబర్ వన్ స్కూల్ కు చెందిన విద్యార్థులు పరిగి పోలీస్టేషన్ ను సందర్శించారు. పోలీస్టేషన్ లో కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రిసెప్షన్, కోర్టు డ్యూటీ, స్టేషన్ రైటర్, సెక్షన్ ఇంచార్జ్, బీసీ, పెట్రో కార్, లాకప్, ఆయుధాల నిర్వహణ వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పోలీసుల విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయు ఉద్దేశ్యంతో, వీరికి పోలీస్ శాఖ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుట మరియు పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం, స్ఫూర్తి కల్పించే

సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్న తరుణంలో వాటిని నియంత్రించేందుకు యువత అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తన జీవితాలు కాపాడుకోవాలని మరియు సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను ఎస్ఐ సంతోష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యాక్రమం

–పాల్గొన్న జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు యాస్కి శిరీష

పరిగి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణ కేంద్రంలో సోమవారం బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సౌందర్య ఆధ్వర్యంలో నిర్వహించిన

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బీజేపీ వికారాబాద్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు యాస్కి శిరీష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శిరీష మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ గా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అవతరించిందని తెలిపారు. నరేంద్ర మోడీ పాలన నచ్చి దేశ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీలోకి స్వచ్ఛందంగా వచ్చి సభ్యత్వ నమోదు చేసుకోవడం చాలా సంతోషకర విషయం అని అన్నారు రాబోవు రోజుల్లో కూడా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం కాయం అని, మహిళా మోర్చా ఆధ్వర్యంలో నేడు పరిగిలో పెద్ద ఎత్తున సుమారు 300 మంది సభ్యత్వం తీసుకున్నారని, నరేంద్ర మోడీ మహిళలకు అనేక రకాలుగా మద్దతుగా ఉంటున్నారు. అదేవిధంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేసిన ఏకైక వ్యక్తి

నరేంద్ర మోడీ అందుకే మహిళలు ఎవరిని అడిగిన నేను నరేంద్ర మోడీ అండగా ఉంటాం అని బిజెపి సభ్యత్వం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు మాధవి , విజయలక్ష్మి , జిల్లా కార్యదర్శి వాణిశ్రీ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బిజెపి వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, బిజెపి పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, బీజేవైఎం జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్, బీజేపీ పరిగి పట్టణ కోశాధికారి జైశ్రీరామ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి శ్రీశైలం, బీజేవైఎం పరిగి పట్టణ అధ్యక్షులు సాయి కిరణ్ గుప్తా, బిజెపి యువ నాయకులు నరసింహ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కారులను అభివృద్ధికి కృషి చేస్తాను: స్పీకర్ ప్రసాద్ కుమార్

మోమిన్పేట్ 28 అక్టోబర్(ప్రజా జ్యోతి)
మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని నంది వాగు

ప్రాజెక్టులో చేప పిల్లలను విడుదల కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా విచ్చేసి చెరువులో చేప పిల్లలను వదిలారు అనంతరం మండలంలోని మత్స్యకారులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు గతంలో ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల మేరకు రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టిందన్నారు రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు డిసెంబర్ 9 కల్లా మాఫీ చేస్తామని అన్నారు ఆడపడుచులకు త్వరలోనే 2500 గృహలక్ష్మి పథకం అమలు చేస్తామన్నారు వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకు తీసుకువెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మత్సకారుల సంఘం జిల్లా అధ్యక్షులు

శ్రీధర్ వైస్ చైర్మన్ నర్సింలు మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి ఎంపీడీవో విజయలక్ష్మి మత్స్యకారుల జిల్లా అధికారి వెంకటయ్య ఎఫ్ డి ఓ సౌజన్య మండల పార్టీ అధ్యక్షులు శంకర్ డి.ఎస్.పి సీఐ నవీన్ కుమార్ ఎస్ఐ అరవింద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మత్స్యశాఖ అధికారులు సిబ్బంది కాంగ్రెస్ నాయకులు వేమారెడ్డి మహేందర్ రెడ్డి మహేందర్ చారి హెజ్జాజ్.పడేలా బాబు. తదితరులు పాల్గొన్నారు

జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా జుట్టు రాలడం నివారణ

మారికో చీఫ్ ఆర్, డి ఆఫీసర్ డాక్టర్ శిల్పా వోరా

శేరిలింగంపల్లి,అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :
మనం 2024 అక్టోబర్ 29న జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ఆరోగ్యం కోసం ఆయుర్వేదం అనే థీమ్‌తో వే డుక చేసుకుంటున్నందున, శ్రేయస్సుకు,ముఖ్యంగా జుట్టు ఆరోగ్యానికి కాలానికి అతీతంగా ఆయుర్వేదం అందించిన సహకారాన్ని గుర్తించడానికి ఇది సరైన సమయం. శతాబ్దాలుగా ప్రభావవంతంగా నిరూపించబడిన అనేక రకాల నివారణలను ఆయుర్వేదం అందిస్తోంది. జుట్టు రాలడాన్ని తగ్గించడంలో, ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో తన పాత్రకు ప్రసిద్ధి చెందిన పురాతన ఆయుర్వేద అభ్యాసమైన తైల పాక విధి ప్రాముఖ్యతను మారికోలోని చీఫ్ ఆర్ అండ్ డి ఆఫీసర్ డాక్టర్ శిల్పా వోరా ప్రముఖంగా చాటిచెప్పారు. తైల పాక విధి అనేది హెర్బల్ ఆయిల్స్‌ను తయారు చేయడానికి మూలికల శక్తిని పెంచేదిగా ఏళ్లుగా కొనసాగు తున్న పద్ధతి. ఈ ప్రక్రియలో నూనెలో మూలికలను ఉడికించడం ద్వారా వాటి పూర్తి ఔషధ గుణాలను వెలికి తీ స్తుంది. మాడుకు పోషణ,మూలాల నుండి జుట్టును బలోపేతం చేసేలా నూనె సామర్థ్యాన్ని పెంచుతుంది. మూ డు దోషాలు–పిత్త, వాత కఫాలను సమతుల్యం చేయడానికి మూలికలను ఎంపిక చేస్తారు. వీటి అసమ తుల్యత తరచుగా జుట్టు రాలడం లేదా చిన్న వయస్సు లోనే నెరవడం (బాల నెరుపు) వంటి సమస్యలకు దారి తీస్తుంది. ఈ సందర్భంగా డాక్టర్ వోరా వివరిస్తూ,తైల పాక విధిలో ఉ పయోగించే మూలికలు అపారమైన ప్రయోజనాలను అందిస్తాయి. మాడు ఆరోగ్యానికి,శిరోజ వృద్ధికి,వెంట్రుకలు బలంగా ఉండేందుకు తోడ్పడుతాయి. ఆయుర్వేద మూలికలైన ఉ సిరి,భృంగరాజ్, బ్రాహ్మి, వేప, కలోంజి, యష్టిమధులను సాధారణంగా కొబ్బరి ఆధారిత నూనెలో కలుపుతారు. వాటి లక్షణాలను సంరక్షించడానికి ఉ ష్ణోగ్రతను జాగ్రత్తగా నియంత్రిస్తారు. ఈ ప్రక్రియ వల్ల నూనె తలకు లోతుగా పోషణనిస్తుంది,జుట్టు మూలాలను బలపరుస్తుంది, పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇన్ఫెక్షన్స్ నుండి రక్షిస్తుంది" అని అన్నారు.

మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ను కలిసిన చిరు వ్యాపారులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం లని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నీ గ్రామాలలో జరిగే సంతలలో రోడ్డు పై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులు సోమవారం శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో కలిసి ఖాజాగూడ ప్రతి మంగళవారం జరిగే సంతలో అధికారులు పెట్టుకోవద్దు అన్ని అంటున్నారని తమకి ఉన్న జీవనధారం సంతలో వ్యాపారం చేసుకోవడమే అని చెప్పుకోవడం జరిగింది. సాయిబాబా

వెంటనే స్పందించి వారందరి సమస్య ను పరిష్కారించడానికి వారిని శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ ఆఫీస్ కు తీసుకెళ్లడం జరిగింది. జోనల్ కమీషనర్,డిప్యూటీ జోనల్ కమీషనర్ అందుబాటులో లేనందున ఎఎంఓహెచ్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ని కలిసి చిరు వ్యాపారుల సమస్యను తెలియజేసి వారికి తగిన న్యాయం చేయగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చిరు వ్యాపారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా భారీ సైకిల్ ర్యాలీ

అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)
పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాచకొండ సిపి సుధీర్ బాబు సూచనల మేరకు వనస్థలిపురం డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఇన్స్పెక్టర్లు,ఎస్సైలు, అన్ని స్థాయిల 50 మంది సిబ్బందితో కలసి వనస్థలిపురం ఏసీపి కాశిరెడ్డి ఆధ్వర్యంలో సైకిల్

ర్యాలీగా బయలుదేరి వనస్థలిపురం డివిజన్ కార్యాలయం పనామా, ఆటోనగర్, సుష్మా థియేటర్, రైతు బజార్, గణేష్ టెంపుల్ నుండి కొనసాగి వనస్థలిపురం డివిజన్ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలు కాపాడేందుకు నిరంతరం శ్రమించేది పోలీసులే అన్నారు. తమ కుటుంబాల ఆలన పాలన సైతం ప్రక్కన పెట్టి సమాజమే తమ కుటుంబం గా భావించి అందులోనే తమ సంతోషాన్ని వెతుక్కునేది పోలీసులు అన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల ను స్మరించుకుంటూ,వారి త్యాగాలు వృధా కాదని,వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ శ్రేయస్సు కోసం శాంతి భద్రతల పరిరక్షణ కోసం మరింత పట్టుదలతో పని చేస్తామని ప్రతిన భూనుతు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

యాదవ సోదరులు ప్రతియేటా ఎంతో ఘనంగా నిర్వహించే సదర్ ఉత్సవాలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)
యాదవ సోదరులు ప్రతియేటా ఎంతో ఘనంగా నిర్వహించే సదర్ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి

,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ , రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ధన్యవాదాలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ యాదవ సంఘం సభ్యులు. అదే విధంగా నిజాంపేట్ గ్రామంలో నిర్వహిస్తున్న సదర్ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆహ్వానించిన యాదవ సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆవుల సురేశ్ యాదవ్,కార్పొరేటర్ ఆవుల జగదీష్ యాదవ్,శ్రీశైలం యాదవ్,కుమార్ యాదవ్,మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ కు వినతి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో గల పలు కాలనీలలో వివిధ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రం సమర్పించి సమస్యలను త్వరితగతిగా పరిష్కరించాలని కోరడం జరిగినది సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ త్వరలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని చెప్పి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పి.ఎం రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట స్వామి చిత్తారమ్మ దేవి నగర్ కాలనీ జాయింట్ సెక్రెటరీ వెంకటరామిరెడ్డి పాల్గొనడం జరిగినది.

ఎమ్మెల్యే చొరవతో రోడ్డు మరమ్మత్తు పనులు

సుల్తానాబాద్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని గాండ్ల చెరువు కట్ట నుండి నరసింగరావు కుంట పొలాలకు వెళ్లే దారి

దాదాపు మూడు కిలోమీటర్ దూరం పూర్తిగా చెడిపోవడంతో వ్యవసాయ పని నిమిత్తం రైతులు వెళ్లాలన్న తీవ్ర ఇబ్బంది కలిగే విధంగా ఉండేది దీనిపై కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి రోడ్డుకు మట్టి పోయించి రైతులకు అండగా నిలిచారు ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు ఎమ్మెల్యే విజయ రమణారావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎల్ఐసి ఏజెంట్ల శాంతియుత ధర్నా..

జమ్మికుంట,అక్టోబర్ 28,ప్రజాజ్యోతి :

ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ పిలుపు మేరకు సోమవారం రోజున హుజురాబాద్ బ్రాంచ్ జమ్మికుంట స్థానిక ఎల్ఐసి కార్యాలయం ముందు ఎల్ఐసి ఏజెంట్లు శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 1956 వ,సంవత్సరం నుండి కండిషన్ ప్రకారం ఏజెంట్లకు 35 శాతం కమిషన్ ను 40 శాతానికి పెంచాలని అడిగే క్రమంలో 27 శాతానికి కుదించారని, ఒక సామాన్య పాలసీదారుడికి ఒక సంవత్సరమునకు ఒక లక్ష రూపాయలుగా ఉన్న పాలసీని రెండు లక్షల రూపాయలుగా సామాన్య ప్రజలపై భారం పెంచి ఉన్నత శ్రేణులకు మాత్రమే అవకాశం గా పాలసీ మారిందని, పాలసీదారుల అర్హత వయస్సు 55 సంవత్సరాలు ఉండగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం 50 సంవత్సరాలకు అర్హత వయసుగా కుదించిందని, దీనివలన

భారతదేశంలో కోట్ల మంది జనాభా 55 సంవత్సరంల లోపు ఉన్నవారు పాలసీలకు దూరమవుతున్నారని, ఏజెంట్లు చేసిన పాలసీలు ఒక సంవత్సరంలో సరెండర్ చేస్తే ఇంతకు మునుపు వారికి కమిషన్ రికవరీగా ఇచ్చేవారని,ఇప్పుడు రికవరీ కూడా లేకుండా చేశారని,పాలసీదారులకు జీఎస్టీ లేకుండా అవకాశం కల్పించి,ఎల్ఐసి పాలసీదారుల పెంపుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని, ఢిల్లీలో మంతనాలు జరపటానికి వెళ్లిన ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్ల డిమాండ్లను అంగీకరించాలని, లేనిపక్షంలో భారత దేశంలో ఉన్న 14 లక్షల ఎల్ఐసి ఏజెంట్లు ఏకమై అవసరమైతే ఆల్ ఇండియా ఎల్ఐసి నాయకుల పిలుపు మేరకు, పార్లమెంటు ముట్టడికైనా సిద్ధంగా ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

సుల్తానాబాద్‌లో కార్తీక నగర సంకీర్తన

సుల్తానాబాద్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ సాంబశివ దేవాలయం నుండి చేపట్టిన నగర సంకీర్తనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమికి ముందు నుండే ఆశ్విజ పౌర్ణమి నుండి కార్తీక పౌర్ణమి వరకు ఈ నగర సంకీర్తన సాంబశివ దేవాలయం పూజారి పారువెల్ల రమేష్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతుంది. పూజారి రమేష్ శర్మ కార్తీక దీపం జ్యోతి ని పట్టుకొని రాగా పలువురు దంపతులు ఆ జ్యోతిలో వత్తులు వేసుకొని మొక్కుకోవడం

ఆనవాయితీగా వస్తుంది.. కాగా సోమవారం రామ ఏకాదశిని పురస్కరించుకొని పూజారి రమేష్ శర్మ కుమారుడు సాయి ప్రణయ్ శర్మ దీపం జ్యోతిని తీసుకొని రాగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. నగర సంకీర్తన అనంతరం శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ... పురాణం శ్రావణం చెప్పారు, ... పూజారికి భక్తులు, దంపతులు దీప దానం చేసి ఆశీర్వచనం పొందడం జరిగింది.. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత వాడలో గల శివాలయం పూజారి వల్ల కొండ మహేష్ శర్మ , భక్తులు బండి రామ్మోహన్, కొమురవెల్లి భాస్కర్, అంజయ్య ,సత్యం, శ్రీనివాస్, పైడ ఆంజనేయులు, మహిళలు పారువెల్ల కళ్యాణి, వైష్ణవి పెద్ద ఎత్తున మహిళ లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జీడి రవితేజకు ఘనంగా సన్మానం

హుజురాబాద్, అక్టోబర్28,ప్రజాజ్యోతి :

హుజురాబాద్ కోర్టులో అడ్వకేట్ గా పనిచేస్తున్న జీడి రవితేజను కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టిఐ డిపార్ట్ మెంట్ కు లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియమించిన సందర్భంగా హుజురాబాద్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు , అడ్వకేట్లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సన్మానించి రవితేజకు అభినందనలు తెలియజేసి పేద ప్రజలకు దళితులకు సరైన న్యాయం అందించుటకు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ప్రముఖ కవి నాగుల సత్యం గౌడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవుని రవీందర్ మాదిగ, రిటైర్డ్ ఉద్యోగి కలవల మల్లయ్య, రొంటాల బుచ్చయ్య, అడ్వకేట్లు రఫీ, కలకోటి శ్రావణ్, ఎమ్మార్పీఎస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు రొంటాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్పుకోసమే రాజకీయల్లోకి..

కాగజ్ నగర్ లో పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలల నెలకొల్పేందుకు కృషిచేస్తా..

నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తా...

పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి నరేందర్ రెడ్డి

రెబ్బన, కాగజ్ నగర్ లలో విస్తృత ప్రచారం

రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాల మౌళిక వసతులకోసం 50 వేల వితరణ

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

ప్రజలకు ఉపయోగపడే చట్టాలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించే శాసన మండలికి పోటీ చేస్తున్నానని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీ తో గెలిపిస్తే శాసన మండలిలో గ్రాడ్యుయేట్ల గొంతుక నై వారి సమస్యలను పరిష్కారం చేస్తానని ఎమ్మె ల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ పట్టణంలో ఓటరు అవగాహన కార్యక్రమం లో భాగంగా పలు విద్య సంస్థలలో పని చేస్తున్న టీచర్లకు, పట్టభద్రులతో సమావేశమై రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయులఆయన సమావేశంలో మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలసభ అయిన శాసనమండలి లో మేధావి వర్గం విద్యావంతులు ఉంటే సమాజానికి మేలు జరుగుతుందని ప్రజాసామ్య వ్యవస్థలో కీలకమైన ప్రజలకు ఉపయోగపడే బిల్లులను ఆమోదించడం తో పాటు ఉపయోగం లేని బిల్లులను తిరస్కరించే అధికారం శాసన మండలికే ఉందని

ప్రజాస్వామ్యంలో వారి పాత్ర కీలకమని ప్రస్తుత వ్యవస్థలో మార్పు కోసమే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలతోతో పాటు నిరుద్యోగ నిర్మూలనకు స్కిన్ నైపుణ్య కేంద్రాలు ప్రారంభించడంతోపాటు యువతకు నిరుద్యోగ భృతి అందే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా రెబ్బెన ప్రభుత్వ , కళాశాలలో మెరుగైన వసతుల కల్పనకు 50 వేలు అందజేశారు. వెనుకబడ్డ ఆసిఫాబాద్ జిల్లా పై తనకు ప్రత్యేక ప్రేమ ఉందని త్వరలో పాలిటెక్నిక్ , ఐటిఐ కళాశాలలో నెలకొల్పి విద్యార్థులకు వెన్నుదన్నుగా ఉంటానని హామీ ఇచ్చారు.రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. దీనిని నిరుద్యో గులు ఉ పయోగించుకుని రాబోవు ఉద్యోగ పరీక్షలలో విజయం సాధించాలన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్

ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు.మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. అన్ని సర్వేలు గెలుపు తనదేనని చెబుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు పిలుపుమేరకు వారిని కలుసుకున్నానని, బహుశా కాంగ్రెస్ టికెట్ పై బరిలో ఉండొచ్చని నరేందర్ రెడ్డి తెలిపారు.

పట్టభద్రుల సమస్యలపై పోరాడుతా

బిజెపి సీనియర్ నాయకుడు పోల్సాని సుగుణాకర్ రావు

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:

చట్టసభలలో పట్టభద్రుల ప్రాతినిధ్యానికై ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించారు. కానీ ఎమ్మెల్సీగా ఎన్నికైన వారు పట్టభద్రుల సమస్యల సాధనకై పాటుపడుట లేదా పోరాటం చేసుటకు బదులుగా ఎన్నికైన సభ్యులు వారి వారి ప్రయోజనాల గురించి ఆలోచిస్తున్నారు.కానీ పట్టభద్రుల సమస్యలను విస్మరిస్తున్నారని సోమవారం కరీంనగర్ లో తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుగుణాకర్ రావు అన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పన లేకుండా యువతి యువకులు నిరుద్యోగులుగ ఉన్నారని ఉద్యోగస్తులు, ప్రొఫెషనల్ లిస్టు లాంటి అనేక మంది పట్టభద్రుల సమస్యలపై ఎన్నికైన వారు చివరికి చట్టసభలలో కూడా మాట్లాడతలేరని సుగుణాకర్ రావు అన్నారు. తనకు అవకాశం ఇస్తే పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పాటుపడతానని తెలిపారు.

రైతులను శత్రువులుగా చూస్తున్నారు...

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలల అయినప్పటికీ రైతులకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలుపరచలేదని అన్నారు. రైతులను శత్రువులుగా చూస్తున్నారని అన్నారు. రైతుల పండించిన పంట కొనుగోలు చేయడం లేదని దాని వలన తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారని తద్వారా ఒక్కొక్క రైతు క్వింటాలకు 500 రూపాయలు ఎకరాకు 10 నుండి 15వేల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతులను ప్రైవేటు వ్యాపారస్తుల దోపిడీకి సహకరిస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం

విఫలం చెందిందని అలాగే రైతు భరోసా, పనిముట్ల కొనుగోలు సబ్సిడీ, కనీస మద్దతు ధర అన్ని విషయాలలో వైఫల్యం చెందిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో దుర్గం మారుతి, దేవేందర్ రావు, హరికుమార్ గౌడ్, బ్రహ్మం, ఆనంద్, కిషోర్, తిరుపతి, జితేందర్, నరహరి, సత్యనారాయణ,పబ్బ తిరుపతి పాల్గొన్నారు.

పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాను

- ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాను
- ఏ రాత్రి ఫోన్ చేసినా ఫోన్ ఎత్తే అలవాటు నాకు ఉంది
- నా సెల్ ఫోన్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటుంది
- మాజీ మేయర్, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

సోమవారం కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ లో వాకింగ్ చేస్తూ పట్టభద్రుల మద్దతును సర్దార్ రవీందర్ సింగ్ కోరడం జరిగింది.సర్కస్ గ్రౌండ్ వాకర్స్ పూర్తి మద్దతును వారికి ఇవ్వడం జరిగింది.వచ్చే పట్టభద్రుల ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలుపాలని వారు సర్కస్ గ్రౌండ్ లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే పట్టభద్రులకు, నిరుద్యోగులకు అండగా ఉంటానని వారికి ఉన్న సమస్యలను పరిష్కారానికి మండలిలో ప్రశ్నించే గొంతుకగా పోరాడుతాను కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టభద్రులకు రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తానన్నారు.గతంలో నాకు కరీంనగర్ మేయర్ గా అవకాశం ఇస్తే నగర ప్రజల కోసం మున్సిపల్ పరిధిలో ఉన్న పార్క్ రక్షించి పార్కులను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్స్, ఓపెన్ జిమ్స్ ను ఎర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా నగరపాలక సంస్థ అంటే మురికి కాలువలు

తియ్యడం రోడ్స్ వేయడం, డ్రైనేజ్ లు తీయడమే కదాని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి నా పదవీ కాలం పనిచేయడం జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్సీగా నాకు ప్రజలు దీవించి మండలికి పంపిస్తే నిరుద్యోగుల, పట్టభద్రుల కోసం పనిచేస్తానని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తాను. నేను విద్యార్థి సంఘం నాయకుడిగా, న్యాయవాదిగా, కార్పోరేటర్ గా, మేయర్ గా, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా నాకు ఏ అవకాశం వచ్చిన అది ప్రజలకోసమే పని చేశాను నేను నిత్యం మీ కండ్లముందు కదలడేవాడిని, ఏ రాత్రి ఫోన్ చేసిన నాకు ఫోన్ ఎత్తే అలవాటు ఉంది నా సెల్ ఫోన్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటుంది. ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండి నా దృష్టికి తెచ్చే ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించడానికే ప్రయత్నం చేస్తాను అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. పట్టభద్రులకు రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తాను. గతంలో నాకు కరీంనగర్ మేయర్ గా అవకాశం ఇస్తే నగర ప్రజల కోసం మున్సిపల్ పరిధిలో ఉన్న పార్క్ రక్షించి పార్కులను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్స్, ఓపెన్ జిమ్స్ ను ఎర్పాటు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా నగరపాలక సంస్థ అంటే మురికి కాలువలు తియ్యడం రోడ్స్ వేయడం, డ్రైనేజ్ లు తీయడమే కదాని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి నా పదవీ కాలం పనిచేయడం జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్సీగా నాకు ప్రజలు దీవించి మండలికి పంపిస్తే నిరుద్యోగుల, పట్టభద్రుల కోసం పనిచేస్తానని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తాను. నేను విద్యార్థి సంఘం నాయకుడిగా, న్యాయవాదిగా, కార్పోరేటర్ గా,మేయర్ గా, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా నాకు ఏ అవకాశం వచ్చిన అది ప్రజలకోసమే పని చేశానన్నారు. నేను నిత్యం మీ కండ్లముందు కదలడేవాడిని, ఏ రాత్రి ఫోన్ చేసిన నాకు ఫోన్ ఎత్తే అలవాటు ఉంది నా సెల్ ఫోన్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటుంది. ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండి నా దృష్టికి తెచ్చే ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించడానికే ప్రయత్నం చేస్తాను అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.

అస్వస్థతకు గురైన కేజిబీవి విద్యార్థులను పరామర్శించిన మంత్రి దుద్దిళ్ల

పెద్దపల్లి / సుల్తానాబాద్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)

కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ

వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రములోని కే.జి.బి.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పరామర్శించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ముత్తారం మండలంలోని కే.జి.బీ.విలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు. బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్లుయిడ్స్, స్టేరాయిడ్స్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కునే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు. ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లి దండ్రులతో

మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

రిటైర్డు కార్మికులను పట్టించుకోని సింగరేణి

నోరు మెదపని గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు

గోదావరిఖని , అక్టోబర్ 28(ప్రజాజ్యోతి) :

సింగరేణిలో పనిచేస్తూ రిటైర్ అయిన కార్మికులను యాజమాన్యం

పట్టించుకోవడంలేదని జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం గోదావరిఖని గాంధీ నగర్ ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో యూనియన్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన కార్మికులకు రావలసిన సింగరేణి లాభాల వాటా, దీపావళి బోనస్ ఇచ్చే తేదీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే సర్వీస్ లో ఉన్న కార్మికులందరికీ పండగల ముందు చెల్లించారనీ,సర్వీసులో ఉన్న కార్మికులకు చెల్లించే ముందు రిటైర్డ్ కార్మికుల ను అసలు పట్టించుకోలేదన్నారు.రిటైర్డ్ కార్మికుల ఊసేఎత్తక పోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంలో సంస్థ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కూడా మాట్లాడకపోవడం సిగ్గు చేయడానికి మండిపడ్డారు.అన్ని విషయాలలో స్పందిస్తున్న సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. రిటైర్డ్ కార్మికులంతా 30-40 సంవత్సరాలు సింగరేణిలో పనిచేసి సంస్థ ఉత్పత్తి లాభాలకు కారణమైన వారి సేవలను గుర్తించకుండా వారిని నిర్లక్ష్యం చేయడం సరైన విధానం కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం ఒకవైపు ప్రచారం చేస్తుందనీ. కానీ రిటైర్డ్ కార్మికులకు చెల్లించేందుకు మాత్రం మనసు ఎందుకు రావడం లేదనీ ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు స్పందించి వెంటనే సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు లాభాల వాటా దీపావళి బోనస్ చెల్లించే విధంగా ఏర్పాట్లు చేయాలని,ఆ తేదీని ప్రకటించాలని కృష్ణ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్,డివిజన్ అధ్యక్షులు ఎం. కొమరయ్య, డివిజన్ నాయకులు ఎం సి బాబు, పి మొండయ్య,ఐ.సాంబయ్య, ఏ.చంద్రయ్య,జనార్ధన్,మల్లేశం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం గన్నేరువరం మండల కేంద్రంతో పాటు మాదాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్,

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు పంటను కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు తప్ప ,తాలు లేకుండా చూసుకోవాలన్నారు.

అధికారులు, నిర్వాహకులు సైతం రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. తూకంలో కోతలు లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

టేకులపల్లి,అక్టోబర్28,ప్రజాజ్యోతి :
మండలంలోని సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదండ రామాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి, టేకులపల్లి మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్,

జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని చేతుల మీదుగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజానీకానికి కేకు,స్వీట్లు, పండ్లుపంచి పెట్టారు. అనంతరం కోరం సురేందర్ అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోరం సురేందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి ఆపద అంటే నేనున్నానని వచ్చే నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఆయన పుట్టినరోజు కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతా ఇక్కడ చేరి ఈ కేక్ కటింగ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని మేమంతా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంట నడుస్తామని కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండలం అధ్యక్షులు భూక్య దేవానాయక్, మాజీ సర్పంచ్ బోడా సరిత,బోడ నిరోషా, ఇస్లావత్ రెడ్డి నాయక్, బానోత్ భద్రు, పూర్ణ, బోడ మంగీలాల్ నాయక్, ఇది గణేష్,మూడు సంజయ్, మోకాళ్ళ పోషాలు, సర్దార్, రవి, బొడ్డు అశోక్, అఫ్రోజ్ పాషా, సామినేని సాయి రేఖశివాజీ,నల్లమోతు వెంకటేశ్వర్లు,ధర్మ,మచ్చా సుధాకర్ తదితరులు పాలుగోన్నారు.

ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సోమవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో జన్మదిన కేక్ ను కట్ చేయించి మంత్రులు, యంపిలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల మదిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు రామ సహాయం రఘురాం రెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విధులలో ఒత్తిడి జయించాలి

ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:
పోలీసులు విధులలో ఉన్నప్పుడు ఒత్తిడిని జయించాలని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షుడు జవాది వెంకటేశ్వర బాబు కోరారు. సోమవారం స్థానిక ఐత ఫంక్షన్ హాల్ లో ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లలోని సిబ్బంది, సర్కిల్ ఆఫీస్ లో పనిచేసే పోలీస్ సిబ్బందికి ఒత్తిడిని జయించడం మేనేజ్మెంట్ మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఒత్తిడిని జయించడంతో పాటు,

వ్యక్తిత్వ వికాసం గురించి, ఒత్తిడి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏ విధంగా మనం ఆ ఒత్తిడి జయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, సబ్ డివిజన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

టియంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శిగా తిప్పారపు ముత్తయ్య

ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:

టియంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శిగా తిప్పారపు ముత్తయ్యను టియంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ సోమవారం నియమించారు. ఈ సందర్భంగా మేకల శ్యామ్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ఎమ్మార్పీఎస్ సంఘంలో చాలా కీలకంగా పనిచేస్తూ, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అనునిత్యం సహకరిస్తూ, తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు ఆధ్వర్యంలో తెలంగాణ యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, మానుకోట జిల్లా ఇంచార్జ్ నాయకత్వంలో తిప్పారపు ముత్తయ్య మాదిగ పని చేయడం జరిగిందన్నారు. తిప్పారపు ముత్తయ్య సంఘంలో చాలా కీలకంగా పనిచేస్తూ అన్ని సంఘం అభివృద్ధి కోసం, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణ అమలు చేసే వరకు, నిరంతర పోరు కొనసాగించేందుకు జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు.

అర్హులు గాలిలో!.. అనర్హులు పల్లకిలో!

- మెడికల్ అన్ ఫిట్ లపై అనుమానాలు ఎన్నో?
- ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఫిట్?
- ఫిట్ గా ఉన్నవారు అన్ ఫిట్?
- మరల మెడికల్ బోర్డుకు దరఖాస్తుకు అవకాశం లేని వైనం!
- ఓ కార్మికుడి ఆరోగ్య సమస్యలు ఉన్న ఫిట్?
- ఉన్నతాదికారులు స్పందించరూ!

పెట్టేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్న కడుపు నిండా వడ్డిస్తాడనే నానుడి మాట ప్రస్తుతం సింగరేణి సంస్థలో జరుగుతున్న మెడికల్ బోర్డులో నిజమనే బహిరంగ ఆరోపణలు లేకపోలేదు. సింగరేణి సంస్థలో జరుగుతున్న మెడికల్ బోర్డుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా 2 ఏళ్ల సర్వీస్ ఉన్న కార్మికుడు మెడికల్ ఇన్వాడిలేషన్ కోసం అనారోగ్య సమస్యలతో దరఖాస్తు చేసుకుంటే అన్ ఫిట్ చేసే అవకాశం ఉంటుందని కార్మికులు పేర్కొంటున్నారు. కానీ వాటికీ విరుద్ధంగా 2 ఏళ్ల సర్వీస్ ఉండి అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని ఫిట్ చేస్తున్నట్లు అర్హత కలిగిన కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇక ఆరోగ్య సమస్యలు లేని వారు పైరవికారులను సంప్రదించి అన్ ఫిట్ అవడం జరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతుంది.

ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:
ఇటీవల జరిగిన మెడికల్ బోర్డులో ఓ కార్మికుడు కంటి, బిపి, షుగర్, థైరాయిడ్, మోకాలు, నడుము, మేడ నొప్పులు సమస్యలు ఉండడం, 2023లో కంటి క్యాట్రిక్ ఆపరేషన్ చేయించడం సమాచారం. సుమారుగా 3 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో జరిగిన పియంఈ పరీక్షల్లో కంటికి సంబందించి ఫిట్ నెస్ లేవని, అన్ ఫిట్ చేస్తూ కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రికి పంపడం జరిగినట్టు సమాచారం. అనంతరం కొత్తగూడెంలో పరీక్షలు నిర్వహించగా కంటి చూపు లేనందున చీఫ్ మెడికల్ ఆఫీసర్, కంటి వైద్య నిపుణులు అన్ ఫిట్ చేసి సిక్ లిస్ట్ లో పెట్టి అడ్వైస్ టూ మెడికల్ బోర్డు కోసం రిపోర్ట్ ను సంబందిత గనికి పంపినట్టు కార్మికులు పేర్కొంటున్నారు. దింతో ఆ కార్మికుడిని మెడికల్ బోర్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించినట్లు తెలుస్తుంది. సదరు కార్మికుడు మెడికల్ బోర్డు కు హాజరు కాగా డి ప్రమోట్ చేస్తూ జనరల్ మజ్దూర్ గా ఉద్యోగం చేయాలని సూచించినట్లు, పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించలేదని ఆ కార్మికుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సాధారణంగా 10 ఏళ్ల సర్వీస్ ఉన్న కార్మికులు సర్వీస్ నష్టపోకుండా ఉండేందుకు సర్వీస్ జనరల్ మజ్దూర్ గా మార్చడం జరుగుతుందని కార్మికులు తెలుపుతున్నారు. అసలు ఫుల్ ఫిట్ ఉన్న వారు పైరవికారుల ద్వారా వెళ్లడంతో అన్ ఫిట్ అవుతున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్నందున వారు ఎలాంటి పైరవికారులను సంప్రదించకుండా వెళ్లడంతో ఫిట్ చేస్తూ సర్వీస్ జనరల్ మజ్దురుగా ఉద్యోగం చేయాలని సూచిస్తున్నట్లు కార్మికులు తెలుపుతున్నారు. ఇలా సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కోసం చేపట్టిన మెడికల్ ఇన్వాల్యుడేషన్ ప్రక్రియ పక్కదారి పడుతుందనే అపవాదు లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మెడికల్ బోర్డు వ్యవహారంపై నిఘా ఏర్పాటుచేసి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు కార్మికులు కోరుకుంటున్నారు.

నవంబర్ 6న జరిగే ఎస్సీ వర్గీకరణ జిల్లా సభను జయప్రదం చేయండి

ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:
నవంబర్ 6న కొత్తగూడెంలో జరిగే ఎస్సీ వర్గీకరణ జిల్లా సభను జయప్రదం చేయాలని టియంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ కోరారు. సోమవారం సుప్రీంకోర్టు అనుకూల తీర్పు, ఎస్సీ వర్గీకరణ విజయోత్సవసభ యొక్క కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 6న కొత్తగూడెంలోని గణేష్ టెంపుల్ ఏరియా ఉర్దూ ఘర్ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జిల్లా సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉమ్మడి జిల్లా సదస్సుకు టియంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎస్సీ వర్గీకరణ ఉద్యమనేత, మాదిగ, మాదిగ ఉపకులాల నేత ఇటుక రాజు మాదిగ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల నేతలు, కార్యకర్తలు, మాదిగ మేధావి పెద్దలు అధిక సంఖ్యలో హాజరై ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియంఆర్పిఎస్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రాచపల్లి చంద్రశేఖర్ మాదిగ, టియంఆర్పిఎస్ సీనియర్ నాయకులు తిప్పారపు ముత్తయ్య మాదిగ,

టియంఆర్పిఎస్ ఇల్లందు పట్టణ, మండల నాయకులు పొన్నాల అనిల్ మాదిగ, తిప్పారాపు ప్రసాద్ మాదిగ, గరికపాటి సంజీవరావు మాదిగ, కోట మోసయ్య మాదిగ, మేకల శ్రావణ్ మాదిగ, గద్దపాటి బాబురావు మాదిగ, ఆలూరి వేణుగోపాల్ మాదిగ, వంగూరు జీవన్ మాదిగ, కొండూరి రామకృష్ణ మాదిగ, గుండె పాక కిరణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జియం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు -2024 నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ సింగరేణి

వ్యాప్తంగా ఈ నెల 28 నుండి నవంబర్ 3 వరకు విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అవినీతి రహిత నవభారత దేశ నిర్మాణంలో భాగంగా సింగరేణిలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నినాదం సమగ్రత సంస్కృతి %-% దేశ పురోభివృద్ధి అనే నినాదంతో సింగరేణి ముందుకు వెళ్తుందన్నారు. సింగరేణిలో అవినీతిని అరికట్టే విధానంలో భాగంగా నగదు రహిత విధానం, సీసీ కెమెరాలు, కార్యాలయాలలో బయోమెట్రిక్ విధానాలను ప్రవేశపెట్టామని తెలిపారు. సంస్థలో ఎవరైనా ఉద్యోగులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చే ఫిర్యాదులపై విజిలెన్స్ విభాగం పారదర్శకంగా విచారణ జరిపి దోషులకు శిక్ష పడే విధంగా తగుచర్యలు తీసుకుంటుందని తెలిపారు. విజిలెన్స్ విభాగం సంస్థ నిధులు, ఆస్తుల పరిరక్షణకై నిఘా ఉంచి సంస్థలో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా సంస్థ ఆదాయం వృధా కాకుండా తగు చర్యలు, సూచనలు చేస్తుందని, సంస్థలో పని చేసే ఉద్యోగులు లంచం ఇవ్వకూడదని, లంచం తీసుకోకూడదని, అవినీతికి పాల్పడరాదని, తమ స్వప్రయోజనాల కొరకు అవినీతిపరులకు సహకరించవద్దని సూచించారు. సంస్థలో నియమ నిబంధనను అనుసరించి తమ విధులను సక్రమంగా నిర్వర్తించి తమతో పని చేయుచున్న మహిళా ఉద్యోగులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, తద్వారా తమ ఉన్నతికి, సంస్థ ఉన్నతకి పాటుపడాలని, వివిధ గనులు, విభాగాలలోని ఉద్యోగులకు అవగాహనా కల్పించే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదేవిదంగా ఉద్యోగులు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. జెకెఓసి, కెఓసి గనుల్లో మేనేజర్లు, అన్ని విభాగాలల్లో విజిలెన్స్ వారోత్సవాలను ప్రారంబిస్తూ అధికారులు, ఉద్యోగులందరూ మొదటి షిఫ్ట్ లో పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ చేసి ప్రారంభించారు. ముందుగా విజిలెన్స్ వారోత్సవాల గోడ ప్రజలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం సర్వే బాలాజీ నాయుడు గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఘనంగా

నిర్వహించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిదంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ లను పంపిణి చేశారు. ప్రజల మనసును చురకొన్న మంత్రి బొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు, పత్తి స్వప్న, సయ్యద్ ఆజామ్, అంకెపాక నవీన్, వారా రవి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, మాజీ వైస్ యంపిపి మండల రాము, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, నాయకులు

ఎట్టి. హరికృష్ణ, ఆరేం కిరణ్, పూనెం సురేందర్, పద్మ, పార్వతి, గిన్నారపు రవి, జాఫర్, జెట్టి కిషోర్, ఐజాక్, జాన్సన్, సోను, హరినాథ్, మహిళలు, యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు

ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

శ్రీనివాస్ రెడ్డికి సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య- లక్ష్మీ దంపతులు బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని కొనియాడారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

టేకులపల్లి, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ సోమవారం ఆకస్మికంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను

పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి,సరిపడా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకోవడం జరిగింది. వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి వివిఎం తనిఖీ చేశారు. అనంతరం మండలంలో నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు అడిగి తెలుసుకొని ఇబ్బంది. ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని గర్భిణీల నమోదు సంఖ్య చాలా తక్కువగా ఉందని దీనిని మెరుగుపరచుకోవాలని అలాగే క్షేత్రస్థాయిలోని సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని సిబ్బంది కొరతను డిఐఓ కి దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించవలసిందిగా వైద్యాధికారి డాక్టర్ దినేష్ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ విజయ శ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ,ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జ విజయ ,కౌసల్య సింగ్, ధర్మపురి రవికుమార్,నాగలక్ష్మి,కిరణ్ కుమారి,హారిక,ల్యాబ్ టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య ఉపాధ్యాయుల నూతన కమిటీ ఎన్నిక

టేకులపల్లి, అక్టోబర్28,ప్రజాజ్యోతి : ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల నూతన కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 23 ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా మూడు రాంబాబు, ట్రెజరిగా ధారావత్ మోహన్ లాల్ లను ఉపాధ్యాయులు ఎన్నుకోవడం జరిగింది. ట్రెజర్ గా నియమితుడైన ధరావత్ మోహన్ లాల్ స్వస్థలం టేకులపల్లి మండలం

బేతంపూడి గ్రామ నివాసుడు ప్రస్తుతం ఈ ఎం ఆర్ ఎస్ గుండాల పాఠశాలలో సోషల్ టీచర్ గా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు అతనికి అభినందనలు తెలిపారు.

ఖాళీగా ఉన్న ప్రభుత్వభూమిలో పార్క్ ను ఏర్పాటు చెయ్యండి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)

గాజులరామారం సర్కిల్ జగత్గిరిగుట్ట డివిజన్లో ప్రజలకు ఉపయోగపడే విదంగా జగత్గిరిగుట్టలోని 348/1లొ ఉన్న ప్రభుత్వ భూమిలో పార్కు ను ఏర్పాటు చెయ్యాలని నేడు ప్రజవాని సందర్భంగా గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి

వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగత్గిరిగుట్ట డివిజన్లో నేటి వరకు ఒక్క పార్కు కూడా లేదని,కాని అనేక ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆ ప్రభుత్వ భూమిలో ఆహ్లాదకరమైన ఒక పార్కును ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ముఖ్యంగా 348/1 సర్వే నంబర్లోని రాజీవగృహకల్ప లో, పోలీస్ స్టేషన్ పక్కన,ఎదురుగా, అదేవిధంగా హెచ్ ఏం టి ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉందని వీటి పైన నిర్ణయాలను తీసుకొని వెంటనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్,సిపిఐ మండల నాయకులు శేఖర్,ప్రసాద్ లు పాల్గొన్నారు.

గరంగ వైభవంగా శీనన్న జన్మదిన వేడుకలు

అశ్వాపురం ప్రజా జ్యోతి దినపత్రిక అక్టోబర్ 28

భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి శీనన్న

జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న అంటే ఒక వ్యక్తి కాదు శక్తి అని ప్రజల గుండెలలో ఉన్నాడని ఆయనని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు బాణసంచాలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు.అనంతరం ఈ కార్యక్రమంలో , పి హెచ్ సి రోగులకు సీతారాంపురం లోని మానవీయ, మండల కేంద్రంలోని ఆరిపా - రోస్ని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, పాలు, బ్రెడ్పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మాదినేని రాంబాబు, కాక రాములు, బట్ట సత్యనారాయణ, బచ్చు వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి తూము రాఘవులు, మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ వాహనంపై ఉగ్రవాదుల దాడి

మొదటిపేజీ తరువాయి..

ఆర్మీ మట్టుబెట్టినట్లు తెలిసింది. దీపావళి సందర్భంగా జమ్ము ప్రాంతంలో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు జరుగుతోన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కాగా, జమ్ముకశ్మీర్ అంతటా.. ముఖ్యంగా లోయలో గత వారంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు సహా కనీసం 12 మంది మరణించారు. అక్టోబర్ 24న, బారాముల్లాలోని గుల్‌మార్గ్ సమీపంలో ఉగ్రవాదులు ఆర్మీ వాహనంపై మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో ఇద్దరు సైనికులు, ఆర్మీలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు మరణించారు. అంతేకాకుండా గాందర్‌బల్ జిల్లాలో సోన్‌మార్గ్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో ఓ వైద్యుడు, ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు.

వచ్చే ఏడాది నుంచి జనాభాలెక్కలు షురూ..

మొదటిపేజీ తరువాయి..

ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి. జనగణన పూర్తి కావడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హోంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-82, ఆర్టికల్-170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఇక చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది. దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002లలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు.

ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ విశ్రాంత భవనంలో మండల మహిళా సంఘం సభ్యులను అడగగా, ఆ సంఘం సభ్యులైన రాజేశ్వరి, శశికళ, మహదేవమ్మ లు తమ వాటా ధనం కింద రూ.64 వేలు వేసుకుని, బ్యాంకు ద్వారా 4 లక్షల 16 వేలు లోన్ తీసుకుని మొత్తం రూ.6

సమాఖ్య సహకారంతో రుద్రసముద్రం ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. క్యాంటీన్ ను ప్రారంభించేందుకు వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యే కు మహిళా సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించేందుకు ముందుకు వచ్చిన ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. క్యాంటీన్ ను ప్రారంభించేందుకు ఎంత బ్యాంకు లోన్ తీసుకున్నారని కలెక్టర్ ఆ లక్షల 40 వేల పెట్టుబడితో మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో రెండు మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం కాలేదని, మన మక్తల్ నియోజకవర్గంలో రెండు క్యాంటీన్లను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇదే నియోజకవర్గంలో మరో రెండు, మూడు మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించుకుందామని అన్నారు. బ్యాంకు ద్వారా రుణం తీసుకొని క్యాంటీన్లతో పాటు ఇతర మహిళ శక్తి కార్యక్రమాలను ప్రారంభించి మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడిపించాలని ఆమె సూచించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్ర సచివాలయం లో ప్రారంభించిన మహిళా శక్తి క్యాంటీన్ తర్వాత నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోనే రెండు క్యాంటీన్లు ప్రారంభించుకోవడం గొప్ప విషయం అన్నారు. ఇదే నియోజకవర్గంలోని ఊట్కూరు, నర్వ మండలాలలోనూ త్వరలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రభుత్వం తరుపున తక్కువ వడ్డీకే రుణాలు అందించి, మహిళా సాధికారతను పెంచే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, క్రీడా మైదానం దగ్గరలోనే తహసిల్దార్ పాత నివాస భవన స్థలం ఉన్నందున ఇక్కడ క్యాంటీన్ పెట్టుకోవాలని మహిళా సంఘాల సభ్యులకు సూచించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతి సమస్య పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని, ఈ ప్రాంతంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించాలని ఎమ్మెల్యే కోరారు. మక్తల్ లో ఇప్పుడు ప్రారంభించిన ఈ మహిళా శక్తి క్యాంటీన్ కు ఎప్పుడైనా తాము వస్తే కుర్చీలు ఖాళీగా లేనంత రద్దీ ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేను మహిళా సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. చివరగా మక్తల్ ఎమ్మెల్యే కొత్త గార్లపాడు గ్రామస్తులకు స్మశాన వాటిక లేదని, ఎలాగైనా ఆ గ్రామానికి స్మశాన వాటిక స్థలాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ గ్రామ శివార్లలో ఏదైనా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని తహసిల్దార్,ఎంపీడీవోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప,అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్,డిపిఎం మూసన్న, జయన్న,మున్సిపల్ కమిషనర్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మహిళా శక్తి క్యాంటీన్ లబ్ధిదారులు రాజేశ్వరి, శశికళ,మహదేవమ్మా, ఏపీఎం వనజ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు విజయలక్ష్మి, కార్యదర్శి పద్మమ్మ, కోశాధికారి మన్నెమ్మ, సీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తోగ్గూడెం క్వారీలపై చర్యలు తీసుకోవాలి

- గిరిజన చట్టాలను రక్షించాలి: సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాలోత్ శివ నాయక్

- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి

పాల్వంచ, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధి తోగ్గూడెం గ్రామంలో ఉన్న అక్రమ క్వారీలపై చర్యలు తీసుకోవాలంటూ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాలోత్ శివ నాయక్ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ను కోరారు.

సోమవారం సేవాలాల్ సేన నాయకులు ఐటీడీఏ పీవో ను కలిసి తోగ్గూడెం అక్రమ మైనింగ్ పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలోత్ శివ నాయక్ మాట్లాడుతూ.. పాల్వంచ మండలంలోని తోగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 1/70, 1/59 పీసా చట్టాలను తుంగలో తొక్కి గిరిజనేతరులు లబ్ధి చేకూరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ యజమానులు పెద్ద పెద్ద బాంబులతో బ్లాస్టింగ్ లను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. బ్లాస్టింగ్ వలన వచ్చే కాలుష్యం, ధూళితో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని, బ్లాస్టింగ్ చేయడం వలన ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారి ఇండ్లు పూర్తిగా పగుళ్లు ఏర్పడుతున్నాయన్నారు. ఆ బాంబుల శబ్దంతో భవిష్యత్తులో ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. క్రషర్ యజమానులు రాత్రి, పగలు తేడా లేకుండా వందల సంఖ్యలో లారీలను పెట్టి వ్యాపారం నిర్వహిస్తున్నారన్నారు. క్వారీలను, కుంటలను పూడ్చకుండా అలాగే వదిలేస్తున్నారని, వాటి వల్ల క్వారీలలో నీళ్లు నిలువ ఉండటం రైతులకు పంటలు పండటం లేదని, వ్యవసాయ మోటార్లకు నీరు అందడం లేదని తెలిపారు. తోగ్గూడెం పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన గ్రామాలు ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తవ్విన క్వారీలకు చుట్టూ ఫెన్సింగ్ తీగలు లేకపోవడం వల్లనే అనేక పాడి పశువులు ప్రమాదాలకు గురై చనిపోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ మైనింగ్ క్వారీలను తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు ధరవత్ కృష్ణ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా నాయకులు యోగి నాయక్, నరేష్ నాయక్, సంతోష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు జర్పుల పరమేశ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, కిషోర్, రామకృష్ణ, గిరి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో సమగ్ర కులగణనతోనే రిజర్వేషన్లు

వ్రాతపూర్వ కంగా సమర్పించిన అభిప్రా యాలు, అభ్యర్థనలను కమి షన్ కు వివరించారు. ఈ సంద ర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ వారు వెల్లడించిన అభిప్రా యా లలో గ్రహించిన విషయాలు ముఖ్యంగా విద్య సామజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ పై సూచనలు చేయడం జరిగింద నీ, ఈ సందర్భంగా 90 రిప్రజెం టేషన్ లు స్వయంగా స్వీకరించ డం జరిగిందన్నారు. కుల సం ఘాలు, ప్రజలు ఏవైనా సూచన లు, సలహాలు ఇవ్వాలనుకుం టే వచ్చే నెల 13 వ తేదీ సా యంత్రం 5.00 గంటల లోగా బిసి కమిషన్ కార్యాలయం, ఖైరతాబాద్ జలమండలి, 4 వ అంతస్తులో నేరుగా గాని, పోస్ట్ ద్వారా గాని అందజేయవచ్చని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా తె లంగాణాలో సమగ్రంగా అన్ని కులాల సర్వే, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి సర్వే నిర్వహించడం జరుగుతుందనీ, తెలంగాణాలో మొత్తం జనాభాలో బిసిలు ఎం త మంది ఉన్నారు,ఆ దామా షాలో బిసి కమిషన్

పర్యవేక్ష ణలో ముఖ్యమంత్రి ప్లానింగ్ కమిటీకి బాధ్యతలు అప్పగించ డం జరిగిందనీ, బిసి కమిషన్ లో ఒక నమూనా ప్రశ్న పత్రాన్ని తయారుచేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమాన్ని ఆది లాబాద్ నుండే శ్రీకారం చుట్ట డం ఎంతో సంతోషంగా ఉంద ని, రిజర్వేషన్లు ఖరారు చేసే ముందు పది జిల్లాలలో ఈ స ర్వేను నిర్వహించడం జరుగు తుందని, ప్రజల అభిప్రాయాల ను సేకరించే దిశలో మొదటగా ఆదిలాబాద్ ను ఎంచుకోవడం జరిగిందని అన్నారు. కుల సం ఘాలు సమర్పించిన రిప్రెజెంటే షన్ లో ఏబీసీడీ లలో మార్పు లు చేయాలనీ, 42 శాతం రిజ ర్వేషన్ కావాలని, స్థానికంగా క్షే త్రస్థాయిలో బిసి సంఘాలు ఎం త మంది ఉన్నారో కుల సం ఘాల వారు సర్వే కు వచ్చిన పుడు సమగ్రంగా సమాచారం సేకరించాలని చెప్పారు. సర్వే సమగ్రంగా ఇంటింటికి ఎన్యు మరేటర్లు వెళ్లి సమాచారాన్ని సేకరించడం విజయవంతం కా వాలంటే పాత్రికేయుల సహ కారం అందించాలని, ఈ కార్య క్రమం విజయవంతం కావడాని కి శ్రద్ధ వహించిన కలెక్టర్ కి ధ న్యవాదాలు తెలిపారు. ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా కలెక్టర్ లు, వివి ధ సంఘాల ప్రతినిధులతో రా ష్ట్ర బిసి కమిషన్ ఆదేశాల మే రకు ఉదయం 10 గంటల నుం డి సాయంత్రం 5 గంటల వరకు అన్ని సంఘాల నుండి వారి అభిప్రాయాలను, సలహాలను సేకరించడం జరిగిందని అన్నా రు. ఈ కార్యక్రమం అంతా క్రమ పద్ధతిలో, రిజిస్ట్రేషన్ అయిన తర్వాత ప్రతి ఒక్కరి దగ్గరి నుం డి ఆరు సెట్లు తీసుకోవడం జరి గిందని అన్నారు. వీడియోగ్రఫి తో కమిషన్ కు నివేదిక సమ ర్పించడం జరుగుతుందని అ న్నారు. సమగ్ర సర్వే నిర్వహిం చేందుకు ఉమ్మడి జిల్లా నుండి మాస్టర్ ట్రైనర్ లు ఈ రోజు హైదారాబాద్ లో శిక్షణ తీసు కోవడం జరుగుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు శ్యామలా దేవి, వే ణు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ లింగు, ఆర్ డి ఓ వినోద్, ఎ మ్మార్వో, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అస్వస్థతపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్

- డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ

- అస్వస్థతకు గురైన కే.జి.బీ.వి విద్యార్థులను పరామర్శించిన మంత్రి

- బాలికలకు మెరుగైన వైద్యం అందిస్తాం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు

రామగిరి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :

కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికల విషయంపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఘటనకు దారి తీసిన డాంప్ నీ వెంటనే అక్కడి నుండి తొలగించాలని అదేశించారు. అస్వస్థతకు గురైన

బాలికలకు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రములోని కే.జి.బి.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పరామర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ముత్తారం మండలంలోని కే.జి.బీ.విలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు. బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్లుయిడ్స్, స్టేరాయిడ్స్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కునే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు.

ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లి దండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. 53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టాటా ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన

ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి..

సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది. తయారీ నుంచి అమరిక వరకు సమస్త వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు" అని పేర్కొంది. కాగా టాటా కంపెనీలతోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రైవేట్ రంగానికి చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా కంపెనీలు కూడా తమ సహకారాన్ని అందించనున్నాయి. కాగా వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్‌కు అక్టోబర్ 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయ్యి అందుబాటులోకి రావడంతో ఇవాళ ప్రారంభించారు.

భద్రాచలం ప్రసాదం నెయ్యి స్వచ్ఛమే

మొదటిపేజీ తరువాయి..

నమూనాలను హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు.. ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి, పప్పు దినుసులు, బియ్యం అన్నీ నాణ్యమైనవేనని నిర్ధరించారు. ఈ మేరకు దేవస్థానానికి నివేదిక అందినట్లు ఈవో రమాదేవి తెలిపారు.

యాప్‌తో రహస్య కెమెరాలకు చెక్

మొదటిపేజీ తరువాయి..

భయం లేకుండా నిశ్చింతగా ఆ మధుర క్షణాలను ఆస్వాదించవచ్చు. ఇందుకోసం జర్మన్ సెక్యువల్ హెల్త్ బ్రాండ్ 'బిల్లీ బాయ్' సరికొత్త యాప్‌ను ఆవిష్కరించింది. కమ్‌డోమ్"గా పిలిచే ఈ యాప్ 'డిజిటల్ కండోమ్"గా వ్యవహరిస్తుంది. ఏకాంతంలో ఉన్నప్పుడు స్మార్ట్‌ఫోన్లలోని కెమెరాలు, మైక్రోఫోన్లు పనిచేయకుండా ఈ యాప్ అడ్డుకుంటుంది. ఇకపై ఏకాంతంలో మనకు తెలియకుండా ఆ సీన్లను వీడియోలు, ఫొటోలు తీయడం, ఆడియోను రికార్డు చేయడం జరగదని బిల్లీబాయ్ పేర్కొంది. ఈ యాప్‌ను 30 దేశాల్లో విడుదల చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967